PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 161 | 17 గురువారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



## రూ.104 కోట్లతో ఆధునీకరించిన
# ఎస్వీ మ్యూజియం ప్రారంభం

**తిరుమల, సెప్టెంబరు 16(ప్రజా సీమ):**

తిరుమలను పవిత్రమైన దివ్యక్షేత్రంగా, ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. తిరుమలలో భక్తులకు మెరుగైన అనుభూతిని అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఆధ్యాత్మికత, సేవాభావం, ఆధునిక సాంకేతికతను సమన్వయం చేస్తామని చెప్పారు. తిరుమల కొండల్లో 89.5 శాతం గ్రీన్ కవర్ ఉందని, దీన్ని మరింత పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం ప్రారంభించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద ఏర్పాటు చేసిన పిలిగ్రిమ్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం, రిలయన్స్ ఫౌండేషన్, భారత్ బయోటెక్ సంస్థలు అందించిన 32 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన పిలిగ్రిమ్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో శ్రీవారికి నిర్వహించే నిత్య కైంకర్యాలు, పూజా కార్యక్రమాలు, తిరుమలలోని వివిధ ప్రాంతాలను త్రీడీ సాంకేతికత ద్వారా భక్తులు వీక్షించే అవకాశం కల్పించారు. 6 డీఆర్ వర్చువల్ రియాలిటీ ద్వారా తిరుమల దర్శన అనుభూతిని ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. గతంలో ఉన్న ఎస్వీ మ్యూజియాన్ని ఆధునీకరించి పునః ప్రారంభించారు. శ్రీవారి వైభవం, తిరుమల చరిత్ర, పురాణ గాథలు, శ్రీవారి పరిణయం తదితర అంశాలను భక్తులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రదర్శించేలా టీటీడీ ఈ మ్యూజియాన్ని సిద్ధం చేసింది. టీసీఎస్ ట్రస్ట్ రూ.104 కోట్లతో మ్యూజియాన్ని అభివృద్ధి చేసింది. శ్రీకృష్ణదేవరాయలు సహా వివిధ రాజులు శ్రీవారికి సమర్పించిన ఆభరణాల నమూనాలు, వివిధ కాలాలకు చెందిన చారిత్రక వస్తువులు, స్వామివారికి అలంకరించే కిరీటాలు, ఆభరణాల త్రీడీ నమూనాలను మ్యూజియంలో ఏర్పాటు చేశారు. పానోరమిక్ స్క్రీన్‌పై ఏఐ వీడియో ద్వారా శ్రీవారి పరిణయ విశేషాలను ముఖ్యమంత్రి తిలకించారు. శ్రీవారి సేవకోసం, స్వామి వారిని కీర్తించేందుకు ఆనాటి సంగీత కారులు వినియోగించిన వాయిద్య పరిక రాలను కూడా మ్యూజియంలో సీఎం ఆసక్తిగా పరిశీలించారు.

...మిగతా 2 లో...

**ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా తిరుమల**
**భక్తుల అనుభూతిని పెంచేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్**
**భక్తుల సౌకర్యార్థం 32 ఈవీ బస్సులు అందించిన రిలయన్స్, భారత్ బయోటెక్**
**తిరుమల వచ్చే భక్తులకు ఎల్ఐసీ ఆధ్వర్యంలో రూ.2 లక్షల బీమా**
**రాష్ట్రంలో 5 వేల శ్రీవారి ఆలయాల నిర్మాణం లక్ష్యం సీఎం చంద్రబాబు**

# ప్రతి దశలోనూ.. రోగి భద్రత

- ఎన్‌సీడీ ద్వారా వ్యాధుల గుర్తింపు..
- 'సంజీవని'తో నిరంతర వైద్యం
- మందుల భద్రత, సురక్షిత వైద్య విధానాలకు ప్రాధాన్యం
- సెప్టెంబరు 17న ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం
- మంత్రి సత్యకుమార్ వెల్లడి



**అమరావతి, సెప్టెంబర్ 16 (ప్రజా సీమ):**

రోగికి వైద్యం అందించడం ఎంత ముఖ్యమో.. ఆ వైద్యం వల్ల ఎలాంటి హాని కలగకుండా చూడటం కూడా అంతే ముఖ్య మని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వ్యాధిని ముందుగానే గుర్తించడం, సకాలంలో చికిత్స అందించడం, మందులను సురక్షితంగా వినియోగించడం, చికిత్స అనంతరం రోగి ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం ద్వారా రోగి భద్రతను బలోపేతం చేయాలన్నారు. ఎన్‌సీడీ 4.0లో ఇప్పటికే 2.83 కోట్ల మందికి పైగా పరీక్షలు నిర్వహించగా.. 59.38 లక్షల మందిలో అధిక రక్తపోటు, 48.32 లక్షల మందిలో మధుమేహం గుర్తించినట్లు తెలిపారు. ...మిగతా 2 లో...

## మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానంపై కాశీలో
# 'సేవా సంకల్ప్ అభియాన్'

**రేపు 'వారణాసి వాద్నగర్ సేవా యాత్ర'లో పాల్గొనున్న సీఎం చంద్రబాబు**

**అమరావతి, సెప్టెంబర్ 16 (ప్రజా సీమ): :**



ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని వారణా సిలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్య మంత్రి చంద్రబాబు పాల్గొనున్నారు. ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ప్రజా జీవితంలో నరేంద్ర మోదీ చేసిన సేవలను పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కాశీ నగరంలో వారణాసి?వాద్నగర్ సేవా యాత్రను చేపట్టారు. ప్రధాని మోదీ ప్రజా జీవితంతో ప్రత్యేక అనుబంధం ఉన్న వారణాసి, వాద్నగర్‌ను అనుసంధానిస్తూ ఈ సేవా సంకల్ప్ అభియాన్ లో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. యువత, ప్రజా ప్రతినిధులు, సేవా ప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ సంకల్ప్ అభియాన్ చేప్టటారు. దేశ అభివృద్ధి ప్రయాణంలో ప్రజా భాగస్వామ్యం, సేవా భావం, సామాజిక బాధ్యత కీలకమనే సందేశాన్ని 'సేవా సంకల్ప్ అభియాన్' ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. ప్రతీ గ్రామం, ప్రతి కుటుంబం, ప్రతి యువత, ప్రతి మహిళ అభివృద్ధి ప్రక్రియలో భాగస్వామి కావాలనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. సీఎం చంద్రబాబు వారణాసి పర్యటనముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ఉదయం 7.30 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరి 9.35 గంటలకు వారణాసి చేరుకుంటారు. ముందుగా 11.15 గంటలకు వారణాసిలోని శ్రీ కాశీ విశ్వనాథుడ్ని ముఖ్యమంత్రి దర్శించుకోనున్నారు. అనంతరం రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ చేరుకుని సేవా యాత్ర ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత మధ్యాహ్నం 3.10 గంటలకు వారణాసి నుంచి బయలుదేరి 5.15 గంటలకు తిరిగి అమరావతి చేరుకోనున్నారు.

## శరత్‌చంద్ర రచనలు చదవండి..
# యువతకు ప్రధాని పిలుపు...

- ప్రఖ్యాత బెంగాలీ రచయిత శరత్‌చంద్రకు ప్రధాని మోదీ నివాళి
- 150వ జయంతి సందర్భంగా రచయితను స్మరించుకున్న ప్రధాని

ప్రముఖ బెంగాలీ రచయిత, బహుముఖ ప్రజ్ఞాశాలి శరత్‌చంద్ర ఛటోపాధ్యాయ 150వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు ప్రధాని సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. శరత్‌చంద్ర సాహిత్య వైభవాన్ని, సామాజిక సంస్కరణల పట్ల ఆయనకున్న అంకితభావాన్ని స్మరించుకున్నారు. శరత్‌చంద్ర రచనలు కేవలం బెంగాలీ భాషకే పరిమితం కాలేదని, దేశంలోని అన్ని ప్రాంతీయ భాషలతో పాటు పలు విదేశీ భాషల్లోకి కూడా అనువాదమయ్యాయని ప్రధాని పేర్కొన్నారు. 19వ శతాబ్దపు భారతదేశాన్ని, ముఖ్యంగా గ్రామీణ బెంగాలీ సామాజిక పరిస్థితులను ఆయన తన రచనల్లో అత్యంత వాస్తవికతతో ఆవిష్కరించారని కొనియాడారు.

...మిగతా 2 లో...

**● ఆయన రచనలు సామాజిక సంస్కరణ, మహిళా హక్కులకు అద్దం పట్టాయన్న మోదీ**



## సెప్టెంబర్ 17 వేడుకలు: కేంద్ర ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి.. రాష్ట్ర కార్యక్రమానికి రేవంత్ రెడ్డి

- సెప్టెంబర్ 17న కేంద్రం, రాష్టం వేర్వేరు పేర్లతో వేడుకలు
- కేంద్ర విమోచన వేడుకలకు అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ

హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలకు ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.



...మిగతా 2 లో...

## ప్రైవేటుకు దీటుగా సర్కారీ బడులు.. నెల్లూరులో ఆధునిక పాఠశాలలను ప్రారంభించిన మంత్రి లోకేశ్

- నెల్లూరులో ఆధునికీకరించిన ఆర్ఎస్ఆర్, డీఎస్ఆర్ ప్రభుత్వ స్కూళ్లను ప్రారంభించిన మంత్రి
- వీపీఆర్ ఫౌండేషన్ రూ.8.3 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆర్ఎస్ఆర్ స్కూల్‌కు కార్పొరేట్ హంగులు
- డిజిటల్ తరగతులు, రోబోటిక్స్ ల్యాబ్, సింథటిక్ క్రీడా ప్రాంగణం వంటి ప్రత్యేకతలు
- పాఠశాల పనితీరుపై సమీక్ష.. ఉత్తీర్ణత శాతం పెంచాలని అధికారులకు లోకేశ్ ఆదేశం



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా నెల్లూరు నగరంలో మరో ముందడుగు పడింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో అత్యంత ఆధునికంగా అభివృద్ధి చేసిన రెండు ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన నెల్లూరు చేరుకోగా, మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహా పలువురు జిల్లా టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు.

...మిగతా 2 లో...

# రేపల్లె నేత మోపిదేవి శ్రీనివాసరావును సస్పెండ్ చేసిన జగన్

- ఐదు నెలల క్రితమే వైసీపీలో చేరిన శ్రీనివాసరావు
- బాపట్ల జిల్లా పార్టీలో గ్రూపు రాజకీయాలు నడుపుతున్నారని ఆరోపణలు

రేపల్లె నియోజకవర్గానికి చెందిన సీనియర్ నేత మోపిదేవి శ్రీనివాసరావును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ వైసీపీ అధినేత జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేవలం ఐదు నెలల క్రితమే (గత మే నెలలో) శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీని వీడి తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో జగన్ సమక్షర్థానిక వైసీపీలో సమాంతర గ్రూపు రాజకీయాన్ని నడుపుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. రాబోయే ఎన్నికల్లో రేపల్లె ఎమ్మెల్యే టికెట్ తనకే ఖరారైందంటూ నియోజకవర్గంలో ప్రచారం చేసుకోవడంపై స్థానిక కేడర్ అధిష్ఠానానికి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. మరొకవైపు వర్గపోరు ప్రోత్సహించే నేతలను ఉపేక్షించకూడదనే ఉద్దేశంతోనే జగన్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# రూ.104 కోట్లతో ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

### తిరుమలలో భక్తుల కోసం 32 ఎలక్ట్రిక్ బస్సులు

తిరుమలలో భక్తుల రాకపోకలకు వీలుగా రిలయన్స్ ఫౌండేషన్, భారత్ బయోటెక్ సంస్థలు అందించిన 32 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. రిలయన్స్ ఈ-మోబిలిటీ సీఈఓ నితిన్ సేత్, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్రా ఎల్లా, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సహా టీటీడీ సభ్యులతో కలిసి నారాయణ గిరి సర్కిల్ నుంచి ఎస్వీ మ్యూజియం వరకూ ఎలక్ట్రిక్ బస్సులో సీఎం ప్రయాణించారు. తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికీ బీమా సదుపాయం కల్పించాలని టీటీడీ నిర్ణయించిందని సీఎం తెలిపారు. ఎల్ఐసీతో కలిసి ఆధార్ ఆధారిత ఆన్‌లైన్ బీమా అమలు చేయనున్నట్లు చెప్పారు. దురదృష్టవశాత్తూ తిరుమలలో భక్తుడు మరణిస్తే రూ.2 లక్షల ఆర్థిక సాయం అందేలా ఈ బీమా వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 5 వేల దేవాలయాలను శ్రీవాణి ట్రస్టు ద్వారా నిర్మాణం చేపడతామన్నారు. మారిషస్, న్యూజిలాండ్ వంటి దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలు నిర్మించాలని కోరుతున్నారని, దీనిపై ఆలోచన చేస్తున్నామని తెలిపారు. శ్రీవారి సేవకులను విద్య, వైద్య రంగాల్లోనూ వినియోగించుకునేలా కార్యాచరణ చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆరు అంశాల్లో తిరుమల తిరుపతి దేవస్థాన కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# ప్లాస్టిక్ రహిత మంథనికి ప్రజలు సహకరించాలి

## -మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

## -5వ వార్డులో వార్డు సందర్శన కార్యక్రమము

**(ప్రజా సీమ):**

పట్టణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత మంథనికి ప్రజలు సహకరించాలని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా బుధవారం మంథని మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు కూచిరాజ్‌పల్లి లోని బీసీ కాలని, ఎస్సి కాలని,డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతలలో, శ్రీరామ్ నగర్ లోని పలు వీధులలో రోడ్ల వెంట పేరుకుపోయిన చెత్త, మురికి కాలువల్లోని వ్యర్థాలు, పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ , స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహెందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ తో కలిసి పరిశీలించారు. పారిశుధ్య సిబ్బందితో ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా శుభ్రత పనులు చేపించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని అలాగే వినాయక ఉత్సవాల సందర్భంగా నిర్వహించే భోజన కార్యక్రమాలలో ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ఇతర ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదన్నారు.వాటికి బదులుగా మోదుగు ఆకులతో తయారు చేసిన విస్థర్లు, పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలి. ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్లు తదితర ప్లాస్టిక్ చెత్తను వినియోగించినట్లయితే, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ఆ చెత్తను తీసుక వెళ్లారని తెలిపారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు ప్లాస్టిక్ నివారణ చర్యల్లో భాగస్వాములై, ప్లాస్టిక్ రహిత మంథనిని నిర్మించేందుకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# గంగాపురిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**(ప్రజా సీమ):**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగాపురి గ్రామ ప్రజలు, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటుకు దీటుగా సర్కారీ బడులు.. నెల్లూరులో ఆధునిక పాఠశాలలను ప్రారంభించిన మంత్రి లోకేశ్

మొదటిపేజీ తరువాయి

ముందుగా నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి చెందిన వీపీఆర్ ఫౌండేషన్ అందించిన రూ.8.3 కోట్ల ఆర్థిక సహకారంతో సమూలంగా ఆధునికీకరించిన ఆర్.ఎస్.ఆర్. మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నూతన భవనాలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగి విద్యార్థులతో ముచ్చటించారు. తరగతి గదులు, ప్రయోగశాలలు, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్పొరేట్ హంగులతో ఆర్ఎస్ఆర్ స్కూల్ వీపీఆర్ ఫౌండేషన్ నిధులతో రెండు అంతస్తుల్లో నిర్మించిన ఈ పాఠశాలలో మొత్తం 43 తరగతి గదులను అందుబాటులోకి తెచ్చారు. డిజిటల్ బోధన కోసం ప్రతి గదిలో ఎల్ఈడీ స్క్రీన్లు, ఆధునిక బెంచీలు ఏర్పాటు చేశారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థులకు ప్రయోగాత్మక, సాంకేతిక విద్య అందించేందుకు ప్రత్యేకంగా కంప్యూటర్, రోబోటిక్స్, ఆస్ట్రో, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లను సిద్ధం చేశారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆర్ట్, మ్యూజిక్, డ్యాన్స్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేయడం విశేషం. చదువుతో పాటు క్రీడలకు కూడా పెద్దపీట వేస్తూ పాఠశాలలో ఎకరం విస్తీర్ణంలో విశాలమైన క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. ఇందులో ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు సుమారు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సింథటిక్ కోర్టును, అవుట్‌డోర్ జిమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. అనంతరం మూలపేట 39వ డివిజన్‌లో రూ.13.4 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆధునికీకరించిన దేవిరెడ్డి శారద (డీఎస్ఆర్) ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలను కూడా లోకేశ్ ప్రారంభించారు. ఫలితాలపై దృష్టి పెట్టండి: మంత్రి లోకేశ్ పాఠశాలల ప్రారంభోత్సవం అనంతరం, ఆర్.ఎస్.ఆర్. పాఠశాల పనితీరుపై ప్రధానోపాధ్యాయుడు, ఇతర అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు. కేవలం భవనాలు నిర్మిస్తే సరిపోదని, విద్యా ప్రమాణాలు, ఫలితాలు కూడా మెరుగుపడాలని స్పష్టం చేశారు. గతేడాది పదో తరగతిలో కేవలం 60.19 శాతం ఉత్తీర్ణత మాత్రమే నమోదవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు, ఎన్‌రోల్‌మెంట్ ఎందుకు తగ్గుతున్నాయని ఆరా తీశారు. ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.షరణి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 'మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'.. పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు

అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు.22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు

**(ప్రజా సీమ):**

మంథని పట్టణంలోని నడివీధిలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామడుగు ప్రభాకర్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం పరామ ర్శించారు. అదేవిధంగా మంథని పట్టణంలోని అనారోగ్యంతో బాధపడు తున్నా దంతాలపల్లి గ్రామానికి చెందిన భీఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లి సతీష్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. మంథని మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ చిందు యక్షగానం కళాకారుడు గడ్డం లక్ష్మయ్యను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.చిందు యక్షగానం వంటి తెలంగాణ జానపద కళలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కళాకారుల పాత్ర ఎంతో గొప్పదని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. కళాకారులు తమ జీవితాలను కళకు అంకితం చేసి మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నారని అన్నారు. గడ్డం లక్ష్మయ్య త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# లండన్ 'ది షార్డ్' వద్ద సీఎం విజయ్ ఈవెంట్ రద్దు... తీవ్ర నిరాశలో అభిమానులు

మొదటిపేజీ తరువాయి

"శాంతిభద్రతలు, ప్రజా భద్రత దృష్ట్యా ముందస్తు అనుమతి లభించకపోవడంతో ఈ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి బృందానికి చెందిన ప్రతినిధి మైక్‌లో ప్రకటించారు. "తమిళనాడులో చూసే జనసందోహంతో పోలిస్తే ఇది చాలా తక్కువే అయినప్పటికీ, భద్రత పరంగా పోలీసుల నిర్ణయం సహేతుకమైనదే. కానీ గంటల తరబడి హోటల్ బయట వేచి ఉన్న అభిమానులకు నిరాశ తప్పలేదు" అని ఒక యువ అభిమాని పేర్కొన్నారు.మరోవైపు, తమిళనాడును ఆసియాలోనే అధునాతన తయారీ, సాంకేతిక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా విజయ్ నేతృత్వంలోని బృందం బ్రిటన్ పర్యటన చేపట్టింది. ఈ పర్యటనలో భాగంగా రూ. 12,300 కోట్ల విలువైన ఒప్పందాలపై సంతకాలు జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో దాదాపు 9,400 కంటే ఎక్కువ ఉన్నత స్థాయి ఉద్యోగాలు లభించనున్నాయనే అంచనాలు ఉన్నాయి. తన యూకే పర్యటనను ముగించుకుని విజయ్ ఈరోజు భారత్‌కు చేరుకోనున్నారు.

# ప్రతి దశలోనూ.. రోగి భద్రత

మొదటిపేజీ తరువాయి

వ్యాధి గుర్తించిన వారికి సకాలంలో వైద్యం అందేలా 'సంజీవని' ద్వారా సేవలను అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. సెప్టెంబర్ 17 ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం సందర్భంగా మంత్రి బుధవారం ప్రకటన విడుదల చేశారు.

### ముందస్తు పరీక్షలతో వ్యాధి గుర్తింపు

రక్తపోటు, మధుమేహంతో పాటు నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధులను తొలిదశలోనే గుర్తిస్తే చికిత్స సులభమవుతుందన్నారు. రాష్ట్రంలో 18 ఏళ్లు పైబడిన వారికి ఎన్‌సీడీ 4.0 ద్వారా విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. క్యాన్సర్ పరీక్షల్లో అనుమానం ఉన్న వారిని తదుపరి పరీక్షలు, అవసరమైన చికిత్స కోసం పంపిస్తున్నామని చెప్పారు. వ్యాధి గుర్తించిన తర్వాత వైద్యం అందడంలో జాప్యం లేకుండా చూడాలని వైద్యులకు సూచించారు. అవసరమైన మందులు సరైన మోతాదులో, సరైన సమయంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### 'సంజీవని'తో నిరంతర వైద్యం

పరీక్షల్లో వ్యాధి ఉన్నట్లు తేలిన తర్వాత రోగికి తదుపరి వైద్యం అందడంలో ఎలాంటి అంతరాయం ఉండకూడదన్నారు. 'సంజీవని' ద్వారా పరీక్షలు, చికిత్స, మందులు, తదుపరి పర్యవేక్షణ వంటి సేవలను అనుసంధానం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా వైద్యం పొందేలా సేవలను కొనసాగించాలని సూచించారు. ప్రతి రోగి ఆరోగ్య వివరాలను డిజిటలీకరణ చేస్తున్నామని తెలిపారు. సంజీవని ద్వారా రోగులకు ఆరోగ్య భద్రత మరినీత పెరుగుతుందని చెప్పారు.

### మందుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ

రోగికి అవసరమైన మందులు సరైన మోతాదులో, సరైన సమయంలో అందడం చికిత్సలో కీలకమన్నారు. వైద్యుల సూచనల మేరకు మందులు తీసుకునేలా రోగులకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. రోగులు తాము గతంలో తీసుకున్న చికిత్స, ప్రస్తుతం వాడుతున్న మందుల వివరాలను వైద్యులకు స్పష్టంగా తెలియజేయాలని, సొంతంగా మందుల మోతాదును మార్చడం లేదా నిలిపివేయడం చేయకూడదని తెలిపారు.

# శరత్‌చంద్ర రచనలు చదవండి.. యువతకు ప్రధాని పిలుపు...

మొదటిపేజీ తరువాయి

నేటికీ ఆయన రచనలు విశేష ఆదరణ పొందడానికి ఇదే ప్రధాన కారణమని వెల్లడించారు.కేవలం రచయితగానే కాకుండా, సామాజిక సంస్కరణలు, మహిళా హక్కులు, జాతీయవాదం పట్ల శరత్‌చంద్ర ఛటోపాధ్యాయ ప్రదర్శించిన నిబద్ధత ఎంతో స్ఫూర్తిదాయకమని మోదీ ప్రశంసించారు. భావితరాల యువత ఆయన రచనలను మరింత ఎక్కువగా చదవాలని ఈ సందర్భంగా ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

# సెప్టెంబర్ 17 వేడుకలు: కేంద్ర ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి.. రాష్ట్ర కార్యక్రమానికి రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, సీఏపీఎఫ్ బలగాల పరేడ్‌ను పరిశీలించనున్నారు. గత కొన్నేళ్లుగా సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వహిస్తోంది. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ తదితరులు కార్యక్రమానికి హాజరుకానున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు.ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రజాప్రతినిధులు జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు.ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. ఈ రోజును ఏ పేరుతో నిర్వహించాలన్న దానిపై తెలంగాణలో కొన్నేళ్లుగా రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022, 2023లో 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా నిర్వహించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నుంచి 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'గా వేడుకలు నిర్వహిస్తోంది.

ప్రజాసీమ

# సంపాదకీయం

## ప్రపంచ దేశాలు చొరవ తీసుకోవాలి

ప్రపంచవ్యాప్తంగా నేడు జరుగుతున్న యుద్ధాలపై ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ యుద్ధాలవల్ల ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభం లోకి నెట్టింది. నేడు పలు దేశాల మధ్య యుద్ధాల వల్ల అన్ని దేశాలలో నిత్యావసర ధరలు ఎగిసిపడుతున్నాయి. వాస్తవానికి యుద్ధాలు మానవాళికి అపారమైన నష్టాన్ని మిగిల్చాయి. మొదటి ప్రపంచ యుద్ధంలో కోట్లాది మంది సైనికులు, ప్రజలు మరణించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణుశక్తి, సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో మరింత భయంకరమైన విధ్వంసం జరిగింది. దాదాపు ఎనిమిది కోట్ల మంది ప్రాణ నష్టం, లక్షల కోట్ల ధన నష్టం జరిగింది. దేశాల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలాయి. అయినా, ప్రపంచానికి శాశ్వత శాంతి లభించలేదు. లీగ్ ఆఫ్ నేషన్స్, ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలి వంటి సంస్థలు ఏర్పడినా ప్రపంచంలో యుద్ధాలు ఆగలేదు. సామ్రాజ్యవాదం, ఆర్థిక ఆధిపత్యం, మతపరమైన విద్వేషాలు, పరోక్ష యుద్ధాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. రెండు ప్రపంచ యుద్ధాల అనంతరం కొరియా, వియత్నాం యుద్ధాలు కూడా లక్షలాది ప్రాణాలను బలి తీసుకున్నాయి. పాలస్తీనా--ఇజ్రాయెల్ ఘర్షణలు, ఉక్రెయిన్ యుద్ధం వంటి సంఘటనలు ప్రపంచాన్ని అశాంతి వైపు నెడుతున్నాయి. గతం నుంచి పాఠాలు నేర్చుకోవడంలో మానవజాతి విఫలమవుతోంది. కళింగ యుద్ధానంతరం పశ్చాత్తాపం చెందిన అశోకుడు.. ప్రజల సంక్షేమం, శాంతి, అభివృద్ధి కోసం కృషి చేశాడు. ప్రస్తుతం ప్రపంచంలో అలాంటి పరివర్తన ఎంతవరకు కనిపిస్తోంది?! వసుధైవ కుటుంబకంలో ప్రపంచమంతా ఒక కుటుంబమే. అయినప్పటికీ, ఆధిపత్య ధోరణులు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులు, మతపరమైన ద్వేషాన్ని రెచ్చగొట్టే వర్గాలు యుద్ధానంతర సమాజ దుస్థితిని మరిచిపోతున్నాయి. అణ్వాయుధాలు, ఖండాంతర క్షిపణులు, అపారమైన ఆయుధ సంపత్తి శాంతిని తీసుకురాలేవు. అదే సంపదను పేదరికం, ఆకలి, వైద్యం, విద్య కోసం వినియోగిస్తే ప్రపంచం మరింత సంతోషంగా మారుతుంది. యెమెన్, సూడాన్, అఫ్ఘానిస్థాన్ వంటి దేశాల్లో ప్రజలు నేటికీ ఆకలి, నిరాశ్రయం, అనారోగ్యంతో బాధపడుతున్నారు. మానవాళిపై దయ, ప్రేమ, సహానుభూతి పెరిగినప్పుడే సుస్థిర శాంతి సాధ్యమవుతుంది. శాంతి చర్చలు కేవలం రాజకీయ ప్రయోజనాలకే పరిమితం కాకుండా మానవ సంక్షేమానికి దారి తీయాలి. ప్రపంచ శాంతి స్థాపనలో భారతదేశం తన సాంస్కృతిక వారసత్వం, అహింసా సిద్ధాంతం, “వసుధైవ కుటుంబకం” భావనల ద్వారా మార్గదర్శకత్వం వహించాలి. మరోవైపు పశ్చిమాసియాలో ఇరాన్?తో చేస్తున్న యుద్ధం అమెరికాకు తీవ్ర ఆర్థిక భారంగా మారుతోంది. 2026 ఆగస్టు నాటికి అమెరికా రక్షణ శాఖ ఈ యుద్ధం కోసం సుమారు 38 బిలియన్? డాలర్లు (సుమారు రూ.3.65 లక్షల కోట్లు) మేర ఖర్చు చేసినట్లు కాంగ్రెషనల్? బడ్జెట్ ఆఫీస్? (సీబీఓ) తాజా నివేదికలో పేర్కొంది. ఒక వేళ యుద్ధం తీవ్రత జులై నాటి స్థాయికి పెరిగితే, అమెరికా నెలవారీ యుద్ధ ఖర్చు 3 బిలియన్? డాలర్లకు చేరే అవకాశం ఉందని హెచ్చరించింది.సీబీఓ అనేది అమెరికా కాంగ్రెస్?కు, బడ్జెట్?, ఆర్థిక విశ్లేషణలు అందించే ఒక నిష్పాక్షిక సంస్థ. ఇది తాజాగా “ఇరాన్?పై అమెరికా సైనిక చర్యల ఖర్చు అంచనా” అనే పేరుతో ఒక నివేదికను విడుదల చేసింది. అందులో ఇరాన్?తో యుద్ధానికి సంబంధించిన ఖర్చులను నాలుగు విభాగాలుగా చూపించింది. అవి ఏమిటంటే? రక్షణ శాఖ కార్యకలాపాలు, రవాణా, నిర్వహణ ఖర్చులు; ఆర్మొట్? ఖర్చులు (ఒకదాని కోసం కేటాయించినవి మరొకదానికి వాడడం వల్ల కలిగే నష్టం); సరఫరా అంతరాయాలు, ధరల పెరుగుదల వల్ల కలిగే ఆర్థిక నష్టాలు; దౌత్యపరమైన చర్యలు, విదేశీ సాయం వంటి అదనపు ఖర్చులు. “అమెరికా రక్షణ శాఖ ఖర్చు చేసిన 38 బిలియన్ డాలర్లలో ఎక్కువ భాగం, యుద్ధంలో వాడేసిన మందుగుండు సామగ్రిని, నష్టపోయిన ఆయుధాలను మళ్లీ భర్తీ చేసుకోవడానికి ఖర్చు అయ్యింది. యుద్ధ విమానాల మోహరింపు, ఇంధనం ఖర్చు కూడా ఇందులో భాగంగా ఉంది. వాస్తవానికి యుద్ధం ప్రారంభమైన మొదట్లో ఘర్షణలు చాలా తీవ్రంగా జరిగాయి. ప్రస్తుతం తక్కువ తీవ్రతతో నామమాత్రంగా ఘర్షణలు జరుగుతున్నాయి. ఒకవేళ మే, జూన్? నెలల తరహాలోనే మళ్లీ ఘర్షణలు తీవ్రమైతే, అమెరికా అదనంగా నెలకు 2 బిలియన్? డాలర్లు (సుమారు రూ.19.182 కోట్లు) ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అదే ఈ ఘర్షణలు జులై నాటి తీవ్రతకు పెరిగితే ఆ ఖర్చు నెలకు 3 బిలియన్ డాలర్లు (సుమారు రూ.28,773 కోట్లు)కు చేరుతుంది. యుద్ధం తీవ్రత మరింత పెరిగితే ఆ ఖర్చులు ఇంకా పెరగవచ్చు. రక్షణ శాఖ మాకు అవసరమైన సమాచారాన్ని అందించకపోవడం వల్ల, ప్రభుత్వ డేటాబేస్లు, బహిరంగ నివేదికల ఆధారంగా ఈ అంచనాలు వేశాం” అని సీబీఓ పేర్కొంది. జూన్?లో ట్రంప్ ప్రభుత్వం 87.6 బిలియన్ డాలర్ల అదనపు నిధులు కోరింది.అందులో రక్షణ శాఖకు సంబంధించినవే 67.1 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇందులో ఇరాన్?తో యుద్ధానికి కేటాయించినవి 42.3 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇది సీబీఓ అంచా వేసిన ఖర్చు కంటే 10 శాతం ఎక్కువ కావడం గమనార్హం.క్షిపణి రక్షణ వ్యవస్థల వాడకం భారీగా పెరగడం వల్ల అమెరికా వద్ద మిస్సైల్స్? నిల్వలు భారీగా తగ్గిపోయే ప్రమాదం ఉందని సీబీఓ ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా సైన్యానికి ఇది ఇబ్బందికర పరిణామమేనని స్పష్టం చేసింది. ఇరాన్? వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం వల్ల హార్మూజ్? జలసంధి, ఎర్ర సముద్రం ద్వారా జరిగే చమురు, సహజవాయువు రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు, పెట్రోల్?, డీజిల్, జెట్ ఫ్యూయెల్? ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ ఇంధన ధరల పెరుగుదల వల్ల 2027 మొదటి త్రైమాసికంలో వినియోగ వస్తువుల ధరలు (పీసీఈ) ద్రవ్యోల్బణం మునుపటి అంచనాల కంటే 0.5 శాతం, కోర్ పీసీఈ ద్రవ్యోల్బణం 0.3 శాతం మేర పెరగవచ్చని భావిస్తున్నారు. ఈ ప్రభావం అమెరికా ట్రెజరీ వడ్డీ రేట్లపై కూడా పడే అవకాశం ఉందని, 2026లో మూడు నెలల ట్రెజరీ బిల్లు రేట్లు 0.2 శాతం వరకు పెరగవచ్చని సీబీఓ అంచనా వేసింది. అయితే దౌత్యపరమైన చర్యలు, విదేశీ సహాయానికి అయ్యే అదనపు ఖర్చులను ఇప్పుడే కచ్చితంగా అంచనా వేయలేమని, అది యుద్ధ ముగింపుపై ఆధారపడి ఉంటుందని సీబీఓ పేర్కొంది. ఏదేమైనా ఈ యుద్ధాలు త్వరగా ముగిసిపోతే తప్ప ప్రజలకు కాస్త ఉపశమనం లభించదు. ఆ దిశగా ప్రపంచ దేశాలు చొరవ తీసుకొని యుద్ధాలు జరిగే దేశాల మధ్య సంధి కుదిర్చి మరింత ఆర్థిక సంకోభంలోకి వెళ్ళకుండా చూడాలని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

# రాజంపేటలో ఘనంగా వినాయక నిమజ్జనం!

రూ.37 వేలతో లడ్డును దక్కించుకున్న టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిమందా శ్రీనివాసులు

మేళతాళాలతో ఘన ఊరేగింపు..

చిన్నారులకు ఉచిత టీ-షర్టుల పంపిణీ





**రాజంపేట,ప్రజా సీమ:** రాజంపేట పట్టణంలోని మన్నూరు అరుంధతివాడలో 14వ వార్షిక వినాయక ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ముగిశాయి. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన వినాయక స్వామివారి లడ్డూ వేలంపాటలో రూ.37,000కు లడ్డును టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు దక్కించుకున్నారు.
లడ్డూ వేలంపాటలో మందా శ్రీనివాసులు రూ.37 వేలతో లడ్డును సొంతం చేసుకోవడంతో ఉత్సవ ప్రాంగణంలో భక్తులు, యువకులు, స్థానికులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. అనంతరం మేళతాళాలు, డప్పుల నడుమ మందా శ్రీనివాసులను ఘనంగా ఊరేగిస్తూ లడ్డును అందజేశారు.చిన్నారులకు ఆప్యాయతగా టీ-షర్టుల పంపిణీవినాయక నిమజ్జనవేడుకల్లో భాగంగా మందా శ్రీనివాసులు చిన్నారులందరికీ ఉచితంగా టీ-షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.“అందరూ సుఖసంతోషాలతో ఉండాలి”ఈ సందర్భంగా మందా శ్రీనివాసులు మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో గ్రామం, వార్డు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలు తొలగిపోయి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని వినాయక స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు.
వినాయక నిమజ్జన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. భక్తి, ఉత్సాహం, ఆనందోత్సాహాల మధ్య వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# 50 ఏళ్లు నిండిన రజకులకు పెన్షన్ మంజూరు చేయాలి

## - రజకుల సేవలను కూటమి ప్రభుత్వం గుర్తించాలి

## - ముఖ్యమంత్రి చంద్రబాబుకి ముసలికుంట నాగయ్య వినతి



**మదనపల్లె (ప్రజా సీమ) :** రాష్ట్రవ్యాప్తంగా రజకులు చేస్తున్న సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని మదనపల్లె నియోజకవర్గం టిడిపి బిసి సెల్ అధ్యక్షులు,రజక సంఘాల రాష్ట్ర నాయకులు ముసలికుంట నాగయ్య విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర రాజధాని అమరావతిలో ముసలికుంట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రజక సాధికార కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తితో కలసి నాగయ్య వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ముసలికుంట నాగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 50 ఏళ్లు నిండిన రజకులకు ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.టిడిపి ఆవిర్భావం నుండి పూర్తిస్థాయిలో రజకుల మద్దతు తెలుగుదేశం పార్టీ వైపే ఉందని గుర్తుచేశారు.వృత్తిపరంగా రజకులు మురికిని శుభ్రం చేయడానికె,పరిమితమై అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని,డప్పు,చేనేత,మత్స్య కారులకు ప్రభుత్వం 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తున్న విధంగా రజకులకు కూడా ఈ విధానాన్ని వర్తింపచేయాలని విజ్ఞప్తి చేశారు.మంచి చేయటం మాత్రమే రజకులకు తెలుసునని,చెడుచేయడం రజకులకు ఎవ్వరికి అలవాటు లేదని పేర్కొన్నారు.ఈనేపథ్యంలో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రజక కుటుంబాలను అభివృద్ధి పథంలోకి నడిపించడానికి ప్రత్యేక చొరవ చూపాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించామన్నారు.రాష్ట్రం లో 16 లక్షలపైగా ఓటర్లు ఉండగా మదనపల్లె నియోజకవర్గంలో 18 వేల మందికిపైగా రజక ఓటర్లు ఉన్నారని వివరించారు.త్వరలో జరిగే స్థానిక సంస్థలు ఎన్నికల్లోను రజకులందరూ తెలుగుదేశం పార్టీకి అండగా ఉండి అత్యధిక సీట్లు సాధించడానికి మద్దతు ఇస్తారని స్పష్టం చేశారు.మదనపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో రజకులకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మరింత అభివృద్ధి సాధించేందుకు సహకరించాలని కోరారు.

# నేడు తెలంగాణ విమోచన దినోత్సవం

## - నిజాం నవాబు తోకముడిచి భారత ప్రభుత్వానికి లొంగిపోయిన రోజు

## - తెలంగాణ ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు



**(ప్రజా సీమ):** అది పరాయి పాలన నుంచి విముక్తి పొందిన దినం సొంతగడ్డపైనే పరాయివారిగా బతుకులీడుస్తున్న ప్రజలు జరిపిన యుద్ధం భూస్వాముల దౌర్జన్యాలు, నిజాం రాజరిక దుర్మార్గ వ్యవస్థ, రజాకర్ల అమానుషాలు తెలంగాణను అణువణువునా పట్టిపీడించిన అన్ని దుర్మార్గాల నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొందడానికి జరిగిన మహా సంగ్రామమది భారతదేశంలో హైదరాబాద్ సంస్థాన విలీనం చరిత్రాత్మకమైన ఉదంతం నిజాం నవాబు తోకముడిచి భారత్‌కు లొంగిపోయిన సందర్భం అసలు సెప్టెంబర్ 17న ఏం జరిగింది? హైదరాబాద్ సంస్థానం భారత్‌లో ఎలా విలీనమైంది? ఓసారి గుర్తు చేసుకుందాం.నిజాం కబంధ హస్తాల నుండి హైదరబాదు సంస్థానం విముక్తిపొందిన రోజును తెలంగాణ విమోచన లేదా విలీన దినం గా పాటిస్తారు.1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు.. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పటి వరకూ బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాడు. హైదరాబాద్ అటు ఇండియాలో, ఇటు పాకిస్తాన్లో కలవదని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించాడు. కానీ సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారు. ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ, మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాల్లో ఇంకా ఫ్యూడల్ పాలన కొనసాగుతోంది. ఒకవైపు దేశ్ముఖ్, జాగీర్దార్, దొరల వెట్టి చాకిరిలో గ్రామీణ ప్రజానీకం మగ్గిపోతుంటే, మరోవైపు నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు.. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. గ్రామాలపై పడి ప్రజలను దోచుకొని, హత్యాకాండను కొనసాగించారు. నిజాం ప్రోద్బలంతో రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీ ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని గురేస్తానని విర్ర వీగాడు.. ఇలాంటి పరిస్థితిలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్టేట్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, ఆర్యసమాజ్ తమ తమ మార్గాల్లో పోరాటాన్ని చేపట్టాయి. ఈ సంస్థలన్నింటినీ నిషేధించాడు ఉస్మాన్ అలీఖాన్. భారత దేశ నడిబొడ్డున క్యాన్సర్ కంతిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హోం మంత్రి, సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నారు.. పరిస్థితిని ముందే ఊహించిన నిజాం నవాబు పాకిస్తాన్ సాయం కోసం వర్తమానం పంపడంతో పాటు, ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించాడు.. ఈ పరిణామాల నేపథ్యంలో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాదు రాష్ట్రం ఏర్పడింది. అందుకే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారు.



## మంత్రి జన్మదినం సందర్భంగా.. రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

**- బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుష్మా**

వేంపల్లె ప్రజాసీమ:

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసినట్లు బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుష్మా వెల్లడించారు. బుధవారం బిజెపి నాయకులతో కలిసి ఆ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి సత్యకుమార్ ఒక సామాన్య కార్యకర్తగా జీవితం ప్రారంభించి, తను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రతిక్షణం పరితపిస్తూ ఎంతోమందికీ స్ఫూర్తినిచ్చేలా నిలుస్తున్నారని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాలు ఏర్పాటు, 108 అంబులెన్స్ సంఖ్యను పెంచడం, వీటికి జీపిఎస్ వ్యవస్థ అనుసంధానం, వైద్య ఆరోగ్య శాఖలో వేలమందిని పారదర్శకంగా నియమించడం, వైద్యులు, సిబ్బంది శాతం, ఓపీ కౌంటర్లు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ నమోదు కేంద్రాలు పెంచడం తదితర అనేక కార్యక్రమాలను శ్రీకారం చుట్టారన్నారు. భవిష్యత్ లో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వర్ రెడ్డి, దొంతు సుమన్, శ్రీను, సునీల్, సౌభాగ్య, చరణ్, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ నిబద్ధతకు నిదర్శనం మంత్రి సత్యకుమార్

**- బిజెపి అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**

**- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ**

వేంపల్లె ప్రజాసీమ:

సాధరణ కార్యకర్త స్థాయి నుంచి ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటూ ఎమ్మెల్యే, మంత్రిగా బాధ్యతలు చేపట్టడం సత్యకుమార్ యాదవ్ జీవితం రాజకీయ నిబద్ధతకు నిదర్శనమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కొనియాడారు. బుధవారం మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే రోగుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. బిజెపి సిద్ధాంతాలు, ప్రధాని మోడి అభివృద్ధి దృక్పథాన్ని రాష్ట్రస్థాయిలో ప్రజలకు చేరవ చేయడంలో ఆయన కీలకంగా పని చేస్తున్నారన్నారు. వైద్య ఆరోగ్య శాఖ బలోపేతం చేసేలా ఆయన అందిస్తున్న సేవలు మరువలేనివని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, పుష్పలత, శివకృష్ణ, రంగారెడ్డి, సురేష్, వైద్య అధికారి జోయల్ వెస్లీ, సిబ్బంది పాల్గొన్నారు.



## ముగిసిన స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం.

రాజంపేట (ప్రజా సీమ):

రాజంపేట మండలం కొత్త బోయినపల్లి పీఎం శ్రీ ఎస్ జె ఎస్ ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వచ్ఛత పక్వాడ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 15 రోజుల పాటు ప్రధానోపాధ్యాయురాలు కే.భారతి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులకు క్లస్టర్ స్థాయిలో జరిగిన స్వచ్ఛతపై ప్రసంగాల ద్వారా, వ్యాస రచన, వకృత్య పోటీల ద్వారా పారిశుధ్య కార్యక్రమం పై అవగాహనకల్పించారు. సభలో బహుమతి ప్రధానం చేశారు. ఉపాధ్యాయులు యం.ఓబులేసు, పి.జనార్ధన్, రాజయ్య, పి.శ్రీ రాములు, శివ ప్రసాద్ గౌడ్,ఎస్.ప్రభాక ర్రావు, విజయ భాస్కర్, అనిల్, యం.చెన్న కేశవులు, సువర్ణ సుందరి,అమరావతి, మధువాణి, ప్రణవి, డి.శ్రీనివాసులు ఆచారి, యం.సాయినాథ్, ప్రశాంత్, సి.ఆర్.పి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత వైభవంగా టిడిపి నేత నాగార్జున బాబు పుట్టినరోజు వేడుకలు

## - హాజరైన ఎమ్మెల్యే,తెలుగుదేశం నేతలు







మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్పూరి నాగార్జున బాబు (గాంధీ) జన్మదిన వేడుకలు బుధవారం బోయకొండ రోడ్డులోని వారి వ్యవసాయ క్షేత్రం నందు పండుగ వాతావరణంలో జరిగాయి.ఈ వేడుకలకు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరుకాగా తెలుగుదేశం నేతలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందించే అతి కొద్దిమంది రాజకీయ నాయకులలో నాగార్జున బాబు ఒకరని ప్రశంసించారు.వార్డు కౌన్సిలరుగా ప్రజలకు విశేషమైన సేవలు అందించారన్నారు.రాజకీయాలలో మచ్చలేని నాయకుడిగా,అజాతశత్రువుగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు.అటు రాజకీయ,ఇటు సేవా రంగాలలో నాగార్జున బాబు ఆదర్శంగా నిలుస్తారన్నారు.నిరంతరం ప్రజా శ్రేయస్సుకై పరితపించే ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మార్పూరి వరుణ్,మార్పూరి రమేష్,రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఆర్.జె.వెంకటేష్,గంగారప్ప రామ్మూర్తి నాయుడు,బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబల్లి వెంకటరమణారెడి ,నవీన్ చౌదరి,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,మండిపల్లి మధుసూదన్ రెడ్డి,గుత్తా సుధాకర్ నాయుడు,పోతబోలు వెంకటేష్,జీవి నాయుడు,బాలమాలి శేఖర్,వేమయ్య,మదనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీంద్ర,పాత్రికేయులు శ్రీనివాసులురెడ్డి,విజయ్,లక్ష్మీపతి,ఈశ్వర్ రెడ్డి,అశోక్,ప్రణీత్,రెడ్డి శేఖర్ నాయుడు ,మ ణి కుమార్,హరిప్రసాద్, వెంకటేష్,కావడి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# అత్యంత వైభవంగా టిడిపి నేత నాగార్జున బాబు పుట్టినరోజు వేడుకలు

## - హాజరైన ఎమ్మెల్యే,తెలుగుదేశం నేతలు

మదనపల్లె (ప్రజా సీమ) :

 య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్పూరి నాగార్జున బాబు (గాంధీ) జన్మదిన వేడుకలు బుధవారం బోయకొండ రోడ్డులోని వారి వ్యవసాయ క్షేత్రం నందు పండుగ వాతావరణంలో జరిగాయి.ఈ వేడుకలకు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరుకాగా తెలుగుదేశం నేతలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందించే అతి కొద్దిమంది రాజకీయ నాయకులలో నాగార్జున బాబు ఒకరని ప్రశంసించారు.వార్డు కౌన్సిలరుగా ప్రజలకు విశేషమైన సేవలు అందించారన్నారు.రాజకీయాలలో మచ్చలేని నాయకుడిగా,అజాతశత్రువుగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు.అటు రాజకీయ,ఇటు సేవా రంగాలలో నాగార్జున బాబు ఆదర్శంగా నిలుస్తారన్నారు.నిరంతరం ప్రజా శ్రేయస్సుకై పరితపించే ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మార్పూరి వరుణ్,మార్పూరి రమేష్,రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఆర్.జె.వెంకటేష్,గంగారప్ప





రామ్మూర్తి నాయుడు,బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబల్లి వెంకటరమణారెడి ,నవీన్ చౌదరి,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,మండిపల్లి మధుసూదన్ రెడ్డి,గుత్తా సుధాకర్ నాయుడు,పోతబోలు వెంకటేష్,జీవి నాయుడు,బాలమాలి శేఖర్,వేమయ్య,మదనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీంద్ర,పాత్రికేయులు శ్రీనివాసులురెడ్డి,విజయ్,లక్ష్మీపతి,ఈశ్వర్ రెడ్డి,అశోక్,ప్రణీత్,రెడ్డి శేఖర్ నాయుడు ,మ ణి కుమార్,హరిప్రసాద్, వెంకటేష్,కావడి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# అక్రమంగా పైపులు ఏర్పాటు..

**తొలగించిన రెవెన్యూ అధికారులు**

**ప్రభుత్వ భూమిలో అక్రమ పైపులు ధ్వంసం**

**భూ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: తహసీల్దార్ మురళీకృష్ణ**

పుల్లంపేట,ప్రజా సీమ:

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం సాదువారిపల్లి గ్రామ సమీపంలోని నేషనల్ హైవే పక్కన ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఏర్పాటు చేసిన పైపులను రెవెన్యూ అధికారులు తొలగించారు. ఎలాంటి అనుమతులు లేకుండా పైపులైన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారన్న సమాచారంతో తహసీల్దార్ మురళీకృష్ణ స్పందించారు.ఆయన ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని జేసీబీ సహాయంతో అక్రమంగా ఏర్పాటు చేసిన పైపులను ధ్వంసం చేశారు. కొత్తగా నిర్మిస్తున్న నేషనల్ హైవే పనులకు సంబంధించిన ప్రాంతాన్ని సైతం దెబ్బతీసి పైపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నించినా, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినా ఉపేక్షించేది లేదని తహసీల్దార్ మురళీకృష్ణ హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం



చేశారు.ఈ చర్యల్లో ఆర్ఐ అశ్వీత నారాయణ, వీఆర్వో శ్రీనివాసులు తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రఘువీరారెడ్డి వర్ధంతి

(ప్రజా సీమ):




టీబీజీకేఎస్ ఆర్ జి త్రీ మాజీ ఉపాధ్యక్షుడు స్వర్గీయ ముద్దసాని రఘువీరారెడ్డి 9వ వర్ధంతి వేడుకలను సెంటినరీ కాలనీలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు.తీస్ర 3 ఖజుఖు ఏరియా ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ, డివిజన్ కమిటీ ,పిట్ కమిటీ నాయకులు రఘువీరారెడ్డి చిత్రపటానికి పూలమాలను, పూలను అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. 9 సంవత్సరాల క్రితం యూనియన్ ఎన్నికల సందర్భంగా హైదరాబాదులో నామినేషన్ వేసి తిరిగి వస్తున్న సందర్భంలో దురదృష్టవశాత్తు బస్సు యాక్సిడెంట్ జరిగి రఘువీరారెడ్డి గారు దుర్మరణం చెందడం జరిగిందని ఉపాధ్యక్షులు సాంబయ్య వివరించారు. ఆయన మరణం తన కుటుంబానికే కాకుండా తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘానికి కూడా తీరని లోటుగా మారిందని వివరించారు. ఆ సమయంలో యూనియన్ నాయకులు మరియు టిఆర్ఎస్ పార్టీ సైతం ఆ కుటుంబానికి అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఇట్టి ఆక్సిడెంట్ లో మరికొంతమంది తీవ్రంగా గాయపడడం గుర్తు చేస్తూ విచారాన్ని వ్యక్తం చేస్తూ వారంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని వేడుకుందామన్నారు. రఘువీరారెడ్డి ఆశయ సాధనలో భాగంగా రానున్న ఎన్నికల్లో ఈ డివిజన్లో టీబీజీకేఎస్ ను గెలిపించే విధంగా అందరం కలిసికట్టుగా పనిచేయడంతో పాటు ఆయన పేరుతో నిర్మిస్తున్న నూతన కార్యాలయ భవనాన్ని పూర్తి చేసుకుందామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంత్ రావు, బ్రాంచి సెక్రటరీ గండి శ్రీనివాస్, శీషి 1 ఫిట్ సెక్రటరీ గేటుకు శ్రీనివాస్ ,శీషి 2 పిట్ సెక్రటరీ వేముల రవిశంకర్ , వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ చిప్ప సురేష్, అడ్రియాల గని పిట్ సెక్రటరీ వి వి గౌడ్, డివిజన్ కమిటీ నాయకులు పొన్నం సదయ్య , మాదాసి చంద్రయ్య,కుమ్మరికుంట వెంకటేశం , శాఖమూరివెంకటేశ్వర్లు, దద్దెడచంద్రశేఖర్, గాండ్ల సతీష్, దూల కంటి రాఘవరెడ్డి, శశి కుమార్ టీబీజీకేఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ప్రజాసీమ

# ఘనంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

## రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

## బిజెపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం





**సిద్ధవటం ప్రజా సీమ**

మండల కేంద్రమైన సిద్ధవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బుధవారం సిద్ధవటం బిజెపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేపట్టామన్నారు వైద్య రంగం పట్ల ఆయన గ్రామీణ ప్రాంతం నుండి ప్రతి పేదవాడు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు చేసుకునే విధంగా, అర్బన్, మండల స్థాయి ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుల కొరత మరియు వివిధ చికిత్సలకు కావలసిన పరికరాలు సమకూర్చాలనికోరారు. సిద్ధవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పేషెంట్లకు కావలసిన సదుపాయాలు ప్రతి ఒక్కటి ఉన్నాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, డాక్టర్ చిరంజీవి రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మండల ప్రధాన కార్యదర్శి కాకర్ల భాస్కర్ రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి బాలకృష్ణారెడ్డి, బాలసుబ్బయ్య, రాజముంద్రి రెడ్డి తదితర మండల బిజెపి నేతలు పాల్గొన్నారు

# సంఘమిత్ర నిర్మలపై కక్ష సాధింపులు సబబు కాదు

## - మహిళా సంఘాల అభివృద్ధికి ఆమె కృషి అమోఘం

## - ఆమెను తొలగించాలని చూస్తే సహించేది లేదు

## - 31 మహిళా సంఘాల లీడర్లు స్పష్టం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

సంఘమిత్ర బి.నిర్మలపై కక్ష సాధింపులు మానుకోవాలని పీలేరు నియోజకవర్గం, వాల్మీకిపురం మండలం,వాల్మీకిపురం-9 గ్రామసమైక్యకు చెందిన 31 మహిళా సంఘాల వీఓఈసీ సభ్యులు ఆరోపించారు.బుధవారం మదనపల్లి పట్టణం,శీనా టీస్టాల్ ఎదురుగా ఉన్న మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మహిళా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి నిర్మల ఎంతో కృషి చేస్తున్నారని మొత్తం 31 సంఘాలలో,సుమారు 300 మంది సభ్యులకు అండగా నిలిస్తున్నారన్నారు. 2012 సంవత్సరంలో గ్రామ సమైక్య నూతనంగా ఏర్పడినప్పటి నుండి బి.నిర్మల వీఓఏగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని,మా సంఘ సభ్యులకు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ,వాటిని పొందేందుకు అవసరమైన ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ పనులను సమర్థ వంతంగా నిర్వహిస్తున్నారన్నారు. నిజాయితీగా పనిచేస్తూ మా గ్రామ సమైక్య మండల స్థాయిలో ముందంజలో నిలిపారని,సభ్యుల్లో పొదుపు అలవాటును పెంపొందించడంతోపాటుసంఘాల 2 ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు కూడా ఎంతో కృషి చేశారని కొనియాడారు. సభ్యులు వ్యక్తిగతంగా ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాల్లో వారికి అండగా నిలిచి,అవసరమైన సహాయం మరియు మార్గదర్శకత్వం అందించారని,ఆమెపై మా సంఘాల పరంగా ఆర్థిక అవకతవకలుగానీ ,అక్రమాలు, ఎటువంటి తప్పిదాలు జరగలేదని స్పష్టం చేశారు.అయితే కొంతమంది రాజకీయ నాయకులు వ్యక్తిగత,రాజకీయ కక్షల కారణంగా బి.నిర్మలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మా గ్రామ సమైక్యానికి సంబంధం లేని కొంతమంది వ్యక్తులు ఆమెపై పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదులు చేసినట్లు మా దృష్టికి వచ్చిందన్నారు.అధికారుల ఆదేశాల మేరకు మా అన్ని సంఘాలకు ఆడిట్ నిర్వహించబడింది.ఆడిట్ సమయంలో బి.నిర్మల పూర్తిగా సహకరించారని స్పష్టం చేశారు. ఏపీఎం,పిడి ఆదేశాల మేరకు నిర్మలను సస్పెండ్ చేసినట్లు తెలియగానే దీనిపై గ్రామసమైక్య సమావేశంలో ఏఓఈసి సభ్యులందరూ ఏకగ్రీవంగా బి.నిర్మలనే వీఓఏగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశామన్నారు. అయితే నిర్మలని కొనసాగించాలని తీర్మానం చేస్తే మా సంఘాలకు లేదా మా కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు వర్తించవని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే అంశాన్ని పీలేరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా నిర్మల సస్పెండ్ గురించి తనకు తెలియదని, మహిళా సంఘాల సభ్యులంతా కలెక్టర్ ని కలిస్తే మీకు న్యాయం జరుగుతుందని ఆయన సూచించారన్నారు.ఈ విషయంపై అన్నమయ్య జిల్లా కలెక్టరుకి వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు.దీనిపై కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను పరిశీలించాలని నిర్మలను వీఓఏగా కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.



# క్యాంపస్ ఇంటర్వ్యూల్లో మిట్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల ప్రతిభ

## - కాగ్నిజెంట్ కంపెనీలో 245 మందికి ఉద్యోగాలు

## - అభినందించిన యూనివర్సిటీ ఛాన్సులర్ విజయభాస్కర్ చౌదరి

**మదనపల్లె (ప్రజా సీమ) :**



మదనపల్లి సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ వర్సిటీ)లోని 2027 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ నుండి 245 మంది బి.టెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ప్రముఖ ప్రపంచ ఐటీ సేవల కంపెనీలలో ఒకటైన కాగ్నిజెంట్ టెక్నాలజీలో ఉద్యోగాలు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ తెలిపారు.ఈ అద్భుతమైన విజయం విద్యార్థుల అంకితభావం ,అధ్యాపకుల మార్గదర్శకత్వం,నాణ్యమైన సాంకేతిక విద్య మరియు పరిశ్రమకు సిద్ధంగా ఉన్న నైపుణ్య అభివృద్ధి ఎంతో దోహదపడిందని ఆయన అన్నారు.సి.ఎస్.ఈ - 70,సి.ఎస్.టి - 47, సి.ఏ.ఐ - 38,సైబర్ సెక్యూరిటీ - 9,ఏ.ఐ.ఎం.ఎల్ -21,సి.ఎస్.ఈ-నెట్వర్క్స్- 5 ,డేటా సైన్స్ - 44,ఈ.సి.ఈ - 8,ఎం.టెక్-ఈ సి ఈ - 1, ఎం.టెక్- సి.ఎస్.ఈ - 2 విద్యార్థులు ఎంపికయినట్లు,వీరికి గరిష్ట ప్యాకేజీ సంవత్సరానికి 6.75 లక్షలు మరియు కనిష్టంగా 5.5 లక్షలు నుంచి 4 లక్షలు వరకు ఉంటుందని ఆయన అన్నారు.ఎంపికయిన విద్యార్థులను మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఫౌండర్ మరియు ఛాన్సులేర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ప్రోఛాన్సులేర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,డీన్లు,విభాగాధిపతులు మరియు ప్లేసెమెంట్ ఆఫీసర్ జె.టి ద్రుపద్ వర్మ మరియు తదితరులు అభినందనలు తెలియజేసారు.



# సాదువారిపల్లి ప్రభుత్వ పాఠశాలలో రక్తపింజర పాము కలకలం

## అప్రమత్తమైన విద్యార్థులు, గ్రామస్తుల వేగవంతమైన స్పందనతో తప్పిన ప్రమాదం

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:**

పుల్లంపేట మండలం సాదువారిపల్లి ప్రభుత్వ పాఠశాలలో రక్తపింజర పాము ప్రత్యక్షమవడంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఒక్కసారిగాభయాందోళనకు గురయ్యారు. ఉదయం పాఠశాల గేటు తెరిచిన వెంటనే పాము కనిపించడంతో చిన్నారులు కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు.విద్యార్థులు వెంటనే పెద్దలకు సమాచారం ఇవ్వడంతో చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు అక్కడికి చేరుకుని పామును చంపివేశారు. కొద్దిసేపు ఆలస్యం జరిగి ఉంటే పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశం ఉండేదని స్థానికులు తెలిపారు. విద్యార్థుల అప్రమత్తత, గ్రామస్తుల సకాల స్పందనతో పెద్ద ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు.పాఠశాల పరిసర ప్రాంతాల్లో కంపచెట్లు ఎక్కువగా పెరగడం, పక్కనే పంట కాలువ ఉండటం, పరిసరాల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల పాములు సంచరించే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే ప్రాంగణానికి సమీపంలో అంగన్వాడీ కేంద్రం కూడా ఉండటంతో చిన్నారుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.పాఠశాల భవనం కూడా శిథిలావస్థలో ఉందని, వెంటనే మరమ్మతులు చేపట్టి పాఠశాల పరిసరాలను శుభ్రపరచడంతో పాటు విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించాలని గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అధికారులను కోరుచున్నారు.




# ఏటి ఆక్రమణ భూములను తొలగించండి

## - తహసీల్దార్ కి వినతిపత్రం

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక పాపాఘ్నినది ఇరువైపులా ఉన్న ఏటి ఆక్రమణ భూములను తొలగించాలని వేంపల్లె గ్రామ ప్రజలు విన్నవించారు. ఆ మేరకు బుధవారం తహసీల్దార్ శివశంకర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలక్రమేణ కొంతమంది ఆక్రమణ దారులు వేంపల్లె, కుమ్మారాంపల్లి, వీరన్నగట్టుపల్లి వరకు నదికి ఇరువైపులా ఆక్రమించి, నదిని వంక మాదిరిగా చేశారన్నారు. గత 40 ఏళ్ల నుంచి పాపాఘ్నినది ఎంతో విస్తారంగా ఉండేదని, ఈ విషయాన్ని ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చర్యలు చేపట్టడంలో శూన్యమన్నారు. గత మూడేళ్ల కింద భారీ వర్షాలు కురవడంతో పాపాఘ్నినది విస్తారంగా ప్రవహించిందని, దీంతో ఆక్రమణలు తొలిగిపోయినట్లు వెల్లడించారు. ఆక్రమణ దారులు తమ పంతం మానుకోనట్టు వ్యవహారించి జేసీబిల సహాయంతో అడ్డుకట్టలు వేసి తిరిగి ఏటి స్థలాన్ని ఆక్రమణ చేశారన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# పారిశుధ్యం పై మండిపడ్డ డిపిఓ

## కడప డీపీఓ రామచంద్ర

**సిద్ధవటం ప్రజా సీమ**

మండల కేంద్రమైన సిద్ధవటం ఎంపీడీవో సభా భవనంలో కడప, డిపిఓ రామచంద్ర పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా బుధవారం డిపిఓ రామచంద్ర మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ కింద ప్రతి గ్రామం శుభ్రపరచాలని సిద్ధవటం లో పారిశుద్ధ్యం లోపం ఉందని ఆయన మండిపడ్డారు, ప్రజలకు, త్రాగునీరు, విద్యుత్ దీపాలు సమస్య లేకుండా చూడాలని ప్లాస్టిక్ వంటి పదార్థాలు రోడ్డుకు ఇరువైపులా కనబడుతున్నాయని పారిశుద్ధ కార్మికులు చేత ప్రతి గ్రామంలో చెత్త సేకరణ చేయించి శుభ్రంగా పెట్టాలని సూచించారు ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛ సేవా కార్యక్రమం లో భాగంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో పిచ్చి మొక్కలు, పారిశుధ్యం పూర్తిగా తొలగింపు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



# శ్రీవారి నగర్ గణనాథుడి లడ్డూ వేలంకి సర్వం సిద్ధం

## - 10 కేజీల భారీ లడ్డు వేలంపై ప్రజలు,భక్తుల ఆసక్తి

మదనపల్లె (ప్రజా సీమ) :

పట్టణంలోని శ్రీవారి నగర్ నందు వెలసిన వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా శ్రీవారి నగర్ గణపతి విగ్రహం వద్ద 10 కేజీల లడ్డు వేలం శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు వేయడం జరుగుతుందని ఉత్సవ నిర్వాహకులు ప్రకటించారు.కావున మదనపల్లె పట్టణ ప్రజలందరూ లడ్డూ వేలం పాటలో పాల్గొనవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి నగర్ వినాయక సమితి కమిటీ సభ్యులు,భక్తాదులు పాల్గొన్నారు.ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది శ్రీవారి నగర్ నందు వినాయక చవితి వేడుకలు బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బొజ్జ గణపయ్య ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.



# మున్సిపల్ సమస్యల పరిష్కారానికి కదలిక..!

## డ్రైనేజీ నుంచి బైపాస్ వరకు.. సమస్యలపై చమర్తి దృష్టికి తీసుకెళ్లిన డాక్టర్ నవీన్ కుమార్

రాజంపేట (ప్రజా సీమ):

రాజంపేట పట్టణంలో నెలకొన్న మున్సిపల్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ సీనియర్ టీడీపీ నాయకులు, దంత వైద్యులు డాక్టర్ దగ్గుపాటి నవీన్ కుమార్ బుధవారం టీడీపీ రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజును కలిసి వినాయకుని విగ్రహాన్ని అందజేసి సమస్యలను వివరించారు. పట్టణంలో ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ దీపాలు, రహదారుల అభివృద్ధి, బైపాస్ రహదారి, మార్కెట్ సమస్యలు, పట్టణ సుందరీకరణ తదితర అంశాలతో పాటు పాత బస్టాండ్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చమర్తి జగన్మోహన్ రాజు దృష్టికి తీసుకెళ్లారు. రాజంపేట పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను ఇప్పటికే సంబంధిత మంత్రుల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. మున్సిపల్ సమస్యల పరిష్కారానికి చమర్తి జగన్మోహన్ రాజు కూడా చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టాలని కోరారు. పట్టణ సమస్యల పరిష్కారానికి ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నామని చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు



# ఓటరు జాబితా పోలింగ్ స్టేషన్స్ పై రాజకీయ పార్టీలతో అవగాహన సమావేశం నిర్వహించిన :

## ఎంపీడీవో శ్రీనివాసులు

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

తిరుపతి జిల్లా పుల్లంపేట మండల ప్రజా పరిషత్ సభాభవన్‌లో ఎంపీడీవో శ్రీనివాసులు మరియు ఏవో శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితాపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన ఓటరు జాబితాలను బూత్ స్థాయి రాజకీయ నాయకులకు అందజేసి, వారి అభిప్రాయాలు, వినతులను స్వీకరించారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు, మార్పులు, చేర్పులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో సూచించారు.ప్రస్తుతం అందజేసిన జాబితా తుది జాబితా కాదని, రాజకీయ పార్టీల సూచనలు, అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం అవసరమైన సవరణలు చేసి తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని ఆయన వివరించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.పిలుపునిచ్చిన వెంటనే సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఎంపీడీవో శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల మండల, గ్రామ స్థాయి నాయకులు, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్. జనార్ధన్. సుభాష్ మౌనిక లక్ష్మి కళ .లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# నాయి బ్రాహ్మణులకు 50 ఏళ్లకే వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలి

## - కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

## - కార్పొరేట్ సెలూన్ల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

## - పిఠాపురం నాయి బ్రాహ్మణ సేవా సంఘం సెక్రటరీ నల్లమిల్లి పవన్ కుమార్

పిఠాపురం: (ప్రజా సీమ )

నాయి బ్రాహ్మణులకు 50 సంవత్సరాల వయస్సు నుంచే వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పిఠాపురం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సెక్రటరీ నల్లమిల్లి పవన్ కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి, తమ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరారు.నాయి బ్రాహ్మణుల సాంప్రదాయ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న అనేక కుటుంబాలు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పవన్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యంగా కార్పొరేట్ తరహా సెలూన్ల విస్తరణ కారణంగా చిన్న సెలూన్లు నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణ కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుల జీవనోపాధిని కాపాడేందుకు కార్పొరేట్ సెలూన్ల ఏర్పాటుపై ప్రభుత్వం తగిన నియంత్రణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల హెడ్‌క్వార్టర్లలో నాయి బ్రాహ్మణుల కోసం సుమారు 5 సెంట్ల స్థలాన్ని కేటాయించి, అక్కడ వృత్తి నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించి, వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నాయి బ్రాహ్మణులకు 50 సంవత్సరాలకే వృద్ధాప్య పెన్షన్, వృత్తి రక్షణ, స్థల కేటాయింపు వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని నల్లమిల్లి పవన్ కుమార్ కోరారు.



# పాడా బోర్డు తీసేసి జనసేన బోర్డు పెట్టుకోండి

## ఫిర్యాదులు పరిష్కరించకపోతే పాడా కార్యాలయం ఎందుకు?

## రామకృష్ణ, ఏసుదాసు

పిఠాపురం: (ప్రజా సీమ )

పిఠాపురం నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ సీపీఐ, దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పాడా కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా రామకృష్ణ, ఏసుదాసు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఫిర్యాదు చేసే వారిని శత్రువులుగా చూస్తున్నారని ఆరోపించారు. సిఎమ్ సి వద్ద సర్వే నిర్వహించి భూముల హద్దులు నిర్ధారించకముందే ఆక్రమణదారులు పెన్సింగ్‌లు ఏర్పాటు చేయడం దారుణమన్నారు. జగయ్య చెరువు ప్రాంతానికి సంబంధించిన సర్వే నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.భూకబ్జాలను డ్రోన్ కెమెరాల ద్వారా సర్వే చేసి అరికడతామని పాడా పీడీ గతంలో చెప్పారని, అయితే ఆ సర్వే వివరాలు, నివేదికపై ప్రశ్నిస్తే అధికారులు ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. ఫిర్యాదులు పరిష్కరించలేని పాడా కార్యాలయం ఎందుకని ప్రశ్నించారు .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో అవినీతి పెరిగిపోయిందని వారు ఆరోపించారు. ల్యాండ్, ఇసుక, మైనింగ్, రేషన్, లిక్కర్ మాఫియాలు నియంత్రణ లేకుండా కొనసాగుతున్నాయని, వీటిపై ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.పలు ప్రాంతాల్లో వీధి దీపాలు లేకపోవడం, డ్రైనేజీల్లో మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదన్నారు. అభివృద్ధి పనులను పక్కనపెట్టి దోపిడీకి పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు.పాడా కార్యాలయం పేరుతో ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ఫిర్యాదుదారులను మోసం చేస్తున్నారని విమర్శించారు. భూకబ్జాలను డ్రోన్ కెమెరాలతో నియంత్రిస్తామని చెప్పిన పాడా పీడీ ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో లేకపోవడం సిగ్గుచేటన్నారు.కూటమి ప్రభుత్వం, అధికారుల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన సమాధానం చెబుతారని వారు హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో దళిత నాయకులు ఖండవల్లి సుబ్బారావు, కె. మారేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# నిమ్మనపల్లె,రామసముద్రం రహదారులకు మహర్దశ

## - మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం

మదనపల్లె (ప్రజా సీమ) :

కూటమి పాలనలో మదనపల్లి నియోజకవర్గ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే మహమ్మద్ షాహిహాన్ బాషా పేర్కొన్నారు.బుధవారం బెంగళూరు బస్టాండ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు.రింగ్ రోడ్డు నిర్మాణం సుమారు రూ.100 కోట్లతో చేపట్టాల్సిన భారీ ప్రాజెక్ట్ అని తెలిపారు.ఇలాంటి పెద్ద ప్రాజెక్టులు పూర్తి కావడానికి కొంత సమయం పడుతుందన్నారు.మదనపల్లె నుంచి నిమ్మనపల్లె,రామసముద్రం వెళ్లే ప్రధాన రహదారులను డబుల్ రోడ్లుగా విస్తరించే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.గతంలో అధ్వానంగా ఉన్న రోడ్లను సింగిల్ రోడ్లుగా నాణ్యతతో నిర్మించామని,తదుపరి దశలో డబుల్ రోడ్డు పనులు చేపడతామని చెప్పారు.రామసముద్రం,నిమ్మనపల్లె ప్రాంతాలకు హంద్రీ-నీవా కాలువ ద్వారా నీటిని అందించే అంశంపైనా సమావేశంలో ప్రస్తావించారు.నీటి అనుసంధానానికి సంబంధించి తదుపరి కార్యాచరణ కొనసాగుతోందని,ఇచ్చిన హామీ మేరకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మదనపల్లెను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసే ప్రణాళికలు ఉన్నాయని నాయకులు వెల్లడించారు.ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ప్రకటనకు సంబంధించిన పత్రాలను మీడియాకు చూపించారు. పర్యాటక అభివృద్ధికి అవసరమైన మార్గదర్శకాలను రూపొందించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు.పనుల్లో క్వాలిటీ,స్టాండర్డ్స్ తప్పనిసరిగా పాటించాలని సూచించినట్లు వెల్లడించారు. మొత్తంగా రహదారుల విస్తరణ,సాగునీటి సౌకర్యం,పర్యాటక అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,సీనియర్ నాయకులు ఆర్.జె వెంకటేష్,రామిశెట్టి నీలకంఠ, రాటకొండ మధుబాబు,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,తమ్మిశెట్టి రామకృష్ణ,డి.రమేష్ రెడ్డి,కత్తి లక్ష్మన్న,సోమశేఖర్ నాయుడు, దుబ్బి గాళ్ల భాస్కర్,జి.వి.నాయుడు, కరీముల్లా ,బాలమాలి శేఖర్,రాజేష్ ,జాఫరున్నీషా,నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# ఓజోన్ పొరను కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యం

## - మిట్స్ వర్సిటీలో ఘనంగా ప్రపంచ ఓజోన్ దినోత్సవం

## - హాజరైన రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ ఓజోన్ దినోత్సవంను ఓజోన్ పొర పరిరక్షణ కోసం అంతర్జాతీయ దినోత్సవాన్ని సెప్టెంబర్ 16న జరుపుకుంటామన్నారు.ప్రస్తుత ఆధునిక కాలంలో క్రమంగా పెరుగుతున్న కాలుష్యం కారణంగా ఓజోన్ పొర క్రమంగా క్షీణిస్తోందని,దీనివల్ల సూర్యుని నుంచే వచ్చే అల్ట్రావయలెట్ కిరణాలు మానవ మనుగడకు హానికరమని,దానిని సంరక్షించేందుకు మనం కొన్ని చర్యలు తీసుకోవాలని,ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని మనం జరుపుకోవాలన్నారు.ఈ రోజుల్లో మనం తీసుకునే ప్రతీ నిర్ణయమూ ఓజోన్ పొరను దెబ్బతీస్తోంది.భూతాపం పెరిగినా ,వానలు కురవకపోయినా ,అడవులు తగ్గిపోయినా,కాలుష్యం ఎక్కువైనా ఇలాంటి అనర్థాలన్నీ ఓజోన్ పొరను దెబ్బతీసేవేనని ఆయన అన్నారు.పాలపై మీగడలా ఈ ఓజోన్ అనే వాయువు భూమి చుట్టూ ఓ పొరలా అల్లుకొని ఉందని ఇది భూమి నుంచీ స్ట్రాటో ఆవరణంలో 15 నుంచీ 50 కిలోమీటర్ల మందంలో విస్తరించి ఉంది.సూర్యుడి నుంచీ వచ్చే అతి నీలలోహిత కిరణాలు డైరెక్టుగా భూమిపై పడనివ్వకుండా ఓజోన్ పొర అడ్డుకుంటోందన్నారు.దీని ఫలితంగా భగభగ మండే కిరణాలు మనపై పడకుండా ఉంటున్నాయి.ఆ పొరే గనక లేకపోతే ఆ కిరణాలు డైరెక్టుగా భూమిపై పడి మొత్తం ప్రాణికోటి చనిపోయేదేనన్నారు.ఓజోన్ పొరను దెబ్బతీస్తున్న స్ప్రేలు,పొలాల్లో చల్లుతున్న ఎరువులు ,క్రిమి సంహారాలు,ఫ్రిజ్‌లు, కార్లపై వేస్తున్న కలర్స్,క్లోరో ఫ్లోరో కార్బన్ల వంటి వాటి వాడకాన్ని ఆపేయాలని 1987లోనే నిర్ణయం తీసుకున్నా ఇప్పటికీ అది అమలవ్వట్లేదు.ఫలితంగా ఓజోన్ పొర దెబ్బతింటూనే ఉందన్నారు.ప్రతి ఒక్కరు దీని గురుంచి అవగహన పెంచుకోవాలన్నారు.ఇందులో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ రంజిత్ భాస్కరన్,అసిస్టెంట్ డీన్-ఫస్ట్ ఇయర్ బీ.టెక్ డాక్టర్ చంద్ర మోహన్,విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# గణేష్ నిమజ్జనంలో తగు జాగ్రత్తలు పాటించాలి

## - ప్రజలకు ట్రాఫిక్ సీఐ చాంద్ బాషా సూచనలు

మదనపల్లె (ప్రజా సీమ) :

గణేష్ విగ్రహాల ఊరేగింపు మరియు నిమజ్జనం సమయంలో నిర్వాహకులు పోలీసుల సూచనలను మరియు నిర్దేశించిన మార్గాలను తప్పనిసరిగా పాటించాలని మదనపల్లి ట్రాఫిక్ సీఐ చాంద్ బాషా సూచించారు.బుధవారం అయన సీటీఎం వద్ద గల చెరువులో నిమజ్జనం కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేపట్టారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ట్రాఫిక్ కి అంతరాయం కలిగించే విధంగా రహదారులను ఆక్రమించరాదని,నిమజ్జన కార్యక్రమంలో పిల్లలు,మహిళలు మరియు వృద్ధుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.నీటి వనరుల వద్ద ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లకుండా,పోలీసులు సూచించిన జాగ్రత్తలను పాటించాలని తెలిపారు.ముఖ్యంగా మద్యం సేవించి,ఊరేగింపు లేదా నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనరాదని హెచ్చరించారు.ఇతర మతాలు,వర్గాలు లేదా వ్యక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా నినాదాలు,పాటలు,బ్యానర్లు,పోస్టర్లు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు.అలాంటి సమాచారం కనిపించినప్పుడు,దానిని ఫార్వర్డ్ చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.గణేష్ ఉత్సవాలు మరియు నిమజ్జనం మన సంస్కృతి,భక్తి మరియు ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా,ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.ఉత్సవాల నిర్వహణలో పోలీసు శాఖకు ప్రజలు,ఉత్సవ కమిటీలు మరియు యువత పూర్తిగా సహకరించాలని,కోరుతున్నా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ గాయత్రి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# కాడే చెంచయ్య నాయుడు ను ఘనంగా సత్కరించిన కమిటీ సభ్యులు

సిద్ధవటం ప్రజా సీమ

సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలోని గొల్ల స్ట్రీట్ ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వినాయకుని ఉత్సవానికి 10,116 విరాళం అందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కాడే చెంచయ్య నాయుడును ఘనంగా సత్కరించడం జరిగింది ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా చెంచయ్య నాయుడు మాట్లాడుతూ పెద్దపల్లి గ్రామపంచాయతీలోని ఊరూరా వినాయకుడి మండపాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు పెద్దపల్లి గ్రామపంచాయతీపై ఉండాలని సకాలంలో వర్షాలు పడి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు నిమజ్జన సమయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకొని స్వామివారిని నిమజ్జనం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులకు తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు



# హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం

## - వినాయక చవితి వేళ సేవాకార్యక్రమాలు

మదనపల్లె (ప్రజా సీమ) :

వినాయక చవితి సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో గట్టులో రక్తదాన శిబిరం నిర్వహించారు.రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ హెల్పింగ్ మైండ్స్ బృందం పూలమొక్కలు అందించింది.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తదానంపై అపోహలు వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని,వినాయక చవితి పురస్కరించుకొని నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరితో కృతజ్ఞతలు తెలిపి పూల మొక్కల అందించారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు.హెల్పింగ్ మైండ్స్ సేవలను విస్తృతం చేస్తూ కృషి చేస్తున్న గట్టు హెల్పింగ్ మైండ్స్ ఇంచార్జ్ మంజునాథ్ రెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ గట్టు ఇంచార్జి మంజునాథ్,సంస్థ సభ్యులు దేవేంద్ర,మనోజ్,దినేష్,ప్రశాంత్,హేమంత్,మోక్షజ్ఞ,ప్రవీణ్,సంతోష్,చందు,సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్నమ్మ చెంతకు గణనాథుడు

## 31, 500 పలికిన లడ్డు వేలం

సిద్ధవటం ప్రజా సీమ

గత మూడు రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు బుధవారం సాయంత్రం పెన్నమ్మ చెంతకు వైబోవవహితంగా భాజా బజంత్రీలు ప్రత్యేక కోలాటాలతో తరలించారు మండల కేంద్రమైన సిద్ధవటం బ్రాహ్మణ వీధిలో వినాయక చవితి రెండవ వార్షికోత్సవం ఈ సందర్భంగా 5 కిలోల లడ్డు వేలంపాటలో బ్రాహ్మణ విధులు నివాసమున్న బొమ్ము శివ హెచ్చుదారుడుగా31,500 రూ దక్కించుకున్నారు ప్రత్యేక కోలాటాల మధ్య గణనాధుని గ్రామోత్సవం నిర్వహించి పెన్నమ్మ ఒడిలో నిమజ్జనం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు





# ఆరోగ్యం, పోషకాహార పరిరక్షణే లక్ష్యం

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత

వేంపల్లె ప్రజాసీమ:

గర్భిణీ, బాలింత, చిన్నారుల పరిరక్షణే పోషణ్ మాస ఉత్సవ లక్ష్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత అన్నారు. బుధవారం స్థానిక గాండ్లవీధిలోని అంగన్వాడీ కేంద్రంలో 9వ పోషణ్ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా సెప్టెంబర్ మాసంలో పోషణ్ మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీ, బాలింత మహిళలు క్రమం తప్పకుండా ఆకు కూరలు, తృణ ధాన్యాలు, పప్పు ధాన్యాలు, గుడ్లు, పాలు, పండ్లు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. చిన్నారి గర్భంలో ఉన్నప్పటి నుండి రెండేళ్ల వరకు అందించే పోషకాహారం శారీరక, మానసిక ఎదుగుదలకు, మేధో వికాసానికి పునాది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు




# నేడు ఆయుష్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## బిజెపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం

సిద్ధవటం ప్రజా సీమ

పురాతనమైన ఆయుష్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిద్ధవటం బిజెపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం తెలిపారు మండలంలోని భాకరాపేట సమీపాన, ఏపీఎస్పీ 11వ పోలీస్ పటాలయంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగాగురువారం ప్రభుత్వ ఆయుష్ ఆరోగ్యశాఖ తరుపున ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటుచేసి దీర్ఘకాలిక వ్యాధి ఉన్న పేషెంట్లకు ఉచితంగా చికిత్సలు సేవలు అందించి మందు బిళ్ళలు అందిస్తారని బిజెపి మండల అధ్యక్షులు సుబ్రమణ్యం తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ప్రసన్న కుమార్ పాల్గొని పేషెంట్లకు ఉచితంగా సేవలు అందించడం జరుగుతుంది కనుక ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి




# వినాయక చవితి సందర్భంగా పద్మావతి ప్లాజాలో అన్నదానం

(ప్రజా సీమ )

వినాయక నవరాత్రుల సందర్భంగా కూకట్‌పల్లి పద్మావతి ప్లాజాలో 'ప్లాజా కా రాజా' పేరుతో కొలువుదీరిన గణనాథుడి సన్నిధిలో బుధవారం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పద చేశారు.వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# సమతుల్య పోషణే సంపూర్ణ ఆరోగ్యానికి పునాది

## పి.దొంతమూరులో పోషకాహారంపై అవగాహన సదస్సు

పిఠాపురం: (ప్రజా సీమ )

సమతుల్య పోషణే సంపూర్ణ ఆరోగ్యానికి పునాది అని, ప్రతి కుటుంబంలో పోషకాహారంపై అవగాహన పెంపొందించుకోవాలని వక్తలు సూచించారు. పిఠాపురం మండలం పి.దొంతమూరు గ్రామంలో తల్లులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మరియు గ్రామ ప్రజలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తల్లులు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం, పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. కుటుంబ ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొని ప్రజలకు పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో పి.దొంతమూరు గ్రామ జనసేన పార్టీ ఇన్‌చార్జి కర్రి హరిబాబు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు."సమతుల్య పోషణ -- ఆరోగ్యకరమైన కుటుంబం -- ఆరోగ్యకరమైన సమాజం" అనే లక్ష్యంతో ప్రజల్లో పోషకాహారంపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు




# జగ్గయ్య చెరువు 11వ సచివాలయానికి సొంత భవనం ఏర్పాటు చేయాలి

## ప్రజల తరఫున ఎమ్మార్వోకు వినతి పత్రం

పిఠాపురం: (ప్రజా సీమ )

పిఠాపురం పట్టణంలోని జగ్గయ్య చెరువు కాలనీలో ఉన్న 11వ వార్డు సచివాలయానికి సొంత భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ జగ్గయ్య చెరువు ప్రాంత ప్రజలు అధికారులకు వినతి పత్రం సమర్పించారు.11వ సచివాలయం ఏర్పడి సుమారు ఏడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇప్పటివరకు సొంత భవనం లేకపోవడంతో సచివాలయ సిబ్బందితో పాటు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.పిఠాపురం శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల రూ.50 కోట్ల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో, జగ్గయ్య చెరువు 11వ సచివాలయానికి కూడా అవసరమైన నిధులు కేటాయించి సొంత భవనం నిర్మించాలని కోరారు.ఈ మేరకు పిఠాపురం పట్టణాభివృద్ధి సంస్థ (పాడా ) కార్యాలయంలో పీడీ అందుబాటులో లేకపోవడంతో, తహసీల్దార్ (ఎమ్మార్వో)కు జగ్గయ్య చెరువు ప్రజల తరఫున వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బాలిపల్లి రాంబాబు, వార్డు ఇన్‌చార్జ్‌లు పోలిశెట్టి శేఖర్, గౌతు రాజా, సూరంపూడి బాలు, మాజీ కౌన్సిలర్ బండి రవి, కావాడ పోశయ్య, నాయకులు గాది కోటేశ్వరరావు, కర్ణుడి వాసు, కోలా సాయి, బ్రహ్మాజీతో పాటు పలువురు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలపై జనసేన నాయకుల కీలక సమావేశం

## గ్రామాల్లో సమన్వయంతో పనిచేయాలని నిర్ణయం

పిఠాపురం (ప్రజా సీమ )

ఉప్పాడ--కొత్తపల్లి: రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఉప్పాడ--కొత్తపల్లి మండల జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రావు అక్షయ్ ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు. వాకతిప్పలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఉప్పాడ, అమీనాబాద్, మూలపేట, పొన్నాడ పంచాయతీల పార్టీ ఇన్‌చార్జిలు హాజరయ్యారు.
సమావేశంలో ఆయా గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, స్థానిక ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై నాయకులు విస్తృతంగా చర్చించారు. గ్రామస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని నిర్ణయించారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో జనసేన అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులు పేర్కొన్నారు.



# నేటితో 76వ వసంతంలోకి అడుగుపెడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడి

## -ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న గ్లోబల్ లీడర్

## -విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ముఖచిత్రాన్ని మార్చిన నాయకుడు

(ప్రజా సీమ )

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర దామొదర్ దాస్ మోడి నేటితో 76వ వసంతంలోకి అడుగుపెడుతున్నారు. ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన గ్లోబల్ లీడర్‌గా ఎదిగి, గుజరాత్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసి 'గుజరాత్ మోడల్' పాలనతో దేశాన్ని ఆకర్షించి, 2014 నుండి భారత ప్రధానమంత్రిగా 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్' నినాదంతో దేశాన్ని ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపి, ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామమందిర నిర్మాణం, డిజిటల్ ఇండియా, జన్ ధన్ యోజన, మరియు స్వచ్ఛ భారత్ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ముఖచిత్రాన్ని మార్చిన నాయకుడు భారత 14వ ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ.1950 సెప్టెంబర్ 17న జన్మించిన నరేంద్ర దామొదర్ దాస్ మోడి భారత దేశంకి ప్రస్తత ప్రధాని. అంతకు పూర్వం ఆయన 2001-14 కాలంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా కొనసాగినారు. 2001లో కేశూభాయి పటేల్ ఉప ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఓటమిని నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయడంతో నరేంద్ర మోడికి అధికార పగ్గాలు లభించాయి. ఆ తర్వాత రాష్ట్రంలో మోడికి తిరుగులేకుండా పోయింది. 2012 శాసనసభ ఎన్నికలలో విజయభేరి మ్రోగించి వరుసగా నాల్గవసారి గుజరాత్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించి దేశ ప్రజల దృష్టిని ఆకర్షించారు. ఆ తర్వాత భారతీయ జనతాపార్టి ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించబడ్డారు. 2000 నుంచ మే 21, 2014 నాడు రాజీనామా చేసేవరకు కూడా అతనే ముఖ్యమంత్రి అధికార పీఠంపై ఆసీనులై ఉన్నారు. రాష్ట్రాన్ని ప్రగతిపథంలోకి నడిపిస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారు. 2014 సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఎన్డీఏను విజయపథంలో నడిపించి పూర్తి మెజారిటీ సాధించిపెట్టి మొదటిసారి మే 26, 2014న ప్రధానమంత్రి పీఠంపై అధిష్టించారు. భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ పలు వివాదాస్పదమైన నిర్ణయాలు, పాలసీలు అమలుచేశాడు. వాటిలో 500, 1000 రూపాయల నోట్ల రద్దు, జీఎస్టీ అమలు వంటివి అమలు చేశాడు.నరేంద్ర మోదీ 2019 మే 30వ తేదీ న రెండోసారి భారతదేశ ప్రధానమంత్రి గా ప్రమాణస్వీకారం చేశారు. దీంతో శ్రీ మోదీ రెండో పర్యాయం పదవీకాలం ప్రారంభం అయింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జన్మించిన, ప్రధాన మంత్రి పదవి ని అలంకరించిన తొలి వ్యక్తి శ్రీ నరేంద్ర మోదీ. 1950, సెప్టెంబర్ 17న గుజరాత్‌లోని మెహ్సానా జిల్లాలోని వాద్‌నగర్‌లో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన నరేంద్ర మోడి పాఠశాల విద్య స్థానికంగానే పూర్తి చేశారు. గుజరాత్ విశ్వవిద్యాలయం నుంచి రాజనీతి శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందినారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు నాయకుడిగా పనిచేశారు. 1970లలో విశ్వ హిందూ పరిషత్తులో చేరినారు. గుజరాత్‌లోని ఒక మారుమూల గ్రామంలో చాయ్ అమ్మడం ద్వారా మొదలు పెట్టిన జీవితం అనేక మలుపులు తిప్పింది. శాసనమండలి సభ్యుడిగా, గుజరాత్ రాష్ట్ర మంత్రిగా, గుజరాత్ ముఖ్యమంత్రిగా పదవులు పొంది భారతదేశ ప్రధానమంత్రి పదవి అధిష్టించారు.1987లో నరేంద్ర మోడి భారతీయ జనతా పార్టీలో ప్రవేశించారు. కొద్దికాలంలోనే రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి పదవిని చేపట్టారు. 1990లో లాల్ కృష్ణ అద్వానీ చేపట్టిన అయోధ్య రథయాత్రకు, 1992లో మరళీ మనోహర్ జోషి చేపట్టిన కన్యాకుమారి-కాశ్మీర్ రథయాత్రకు ఇంచార్జీగా పనిచేశారు. 1998లో భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది. పార్టీలో సీనియర్ నాయకుడైన కేశూభాయి పటేల్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆ సమయంలో గుజరాత్‌లో సంభవించిన పెను భూకంపం తర్వాత సహాయ కార్యక్రమాలు చేపట్టడంలో కేశూభాయి ప్రభుత్వం విఫలమైందని ప్రతిపక్షాలు విమర్శించడంతో భారతీయ జనతా పార్టీ నాయకత్వం 2001 అక్టోబర్లో నరేంద్ర మోడిని గుజరాత్ ముఖ్యమంత్రి పీఠంపై అధిష్టించింది. అప్పటి నుంచి మే 21, 2014 నాడు ప్రధానమంత్రి పదవి చేపట్టేందుకు వీలుగా రాజీనామా చేసేవరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీనే కొనసాగినారు. నరేంద్ర మోడికి నలుగులు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. ఆధునిక సాంకేతిక పరిజార్ఞునాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. వెంట ఎప్పుడు లాప్‌టాప్ను ఉంచు కుంటారు. ఖరీదైన దుస్తులు ధరిస్తారు. అనేక వ్యాసాలతో పాటు 3 పుస్తకాలను కూడా రచించారు. సొంత ఆస్తి కూడబెట్టుకోలేదు. మంచి వక్త, వ్యూహకర్త అయిన మోడీ జీవితంలో చాలా భాగం ఇప్పటికీ రహస్యమే. సాధారణంగా ముఖ్యమంత్రులు, మంత్రుల వంటి పదవులను అధిష్టించినవారి కుటుంబసభ్యులు ఏదో ఒక విధంగా లబ్ధి పొందుతుంటారు. రాజకీయాల్లోకి వస్తుంటారు. కానీ, మోడీ కుటుంబం ఇందుకు పూర్తి విరుద్ధం. ఆయన సోదరులు, సోదరీమణులు ఎవరి జీవితం వారిదే. తండ్రి దామోదర్‌దాస్ మరణించగా, తల్లి హీరాబెన్ మోడీ వద్దే ఉంటారు. మోడీ శాకాహారి.గుజరాత్ లోని మొహసనా జిల్లాలోని వాద్ నగర్ పట్టణంలో 17-09-1950 దామోదర్ దాస్ ముల్ చంద్ మోడీ, హీరబెన్లకు మూడో సంతానంగా మోడీ జననం రాజనీతి శాస్త్రం లో పీజీ బాలుడిగా ఉన్నప్పుడే.. 1960ల్లో భారత్ - పాక్ మద్య యుద్ధం సమయంలో రైల్వే స్టేషను లో సైనిక సేవలు గుజరాత్ లో పలు సామాజిక రాజకీయ ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర . చిన్న వయస్సులోనే వివాహం అయిందని స్థానిక మీడియా పేర్కొంటుంది . కాని



అయన దాన్ని బహిరంగంగా ఎక్కడ ప్రకటించలేదు . చిన్నతనంలో సోదరుడితో కలిసి బస్సు స్టాండ్ లో టీ కొట్టు నడిపారు. ప్రచారక్ గా జీవితాన్ని ప్రారంభించే వరకూ గుజరాత్ రోడ్డు రవాణా సంస్థ క్యాంటిన్ లో విధులు నాగపూర్ లో అర్ ఎస్ ఎస్ లో శిక్షణ గుజరాత్ లో ఏబీవీపి బాధ్యతలు 1987 లో బాజపా లో చేరిక. 1988 నుంచి 1995 మధ్య కాలంలో భారతీయ జనతా పార్టీ ను అధికారంలోకి తీస్కునిరావడం లో కీలక పాత్ర 1995 లో జాతీయ కార్యదర్శిగా ఎంపికతో బాటు ఐదు రాష్ట్రాల వ్యవహారాల బాధ్యత అప్పగింత. 1998 లో ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి 07-10-2001 లో కేశుభాయ్ పటేల్ స్థానంలో తొలిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ఎంపిక. 2002 లో రెండో దఫా ముఖ్యమంత్రిగా ఎన్నిక 2007 లో మూడో దఫా మఖ్యమంత్రిగా బాధ్యతలు 2012 లో నాల్గోసారి మఖ్యమంత్రిగా రికార్డు విజయం 2013 లో భారతీయ జనతా పార్టీ పార్లమెంటరీ పార్టీ బోర్డు లో సభ్యుడిగా నియామకం. భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ సారధ్య బాధ్యతలు . 13-09-2013 లో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఎంపిక . 2014 సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకు పూర్తి మెజారిటీ సాధించి పెట్టారు. మే 21, 2014 ప్రధానమంత్రి పదవి అధిష్టించడానికి వీలుగా గుజరాత్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. మే 26, 2014న ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.2014వ సంవత్సరం లోను, 2019వ సంవత్సరం లోను జరిగిన పార్లమెంట్ ఎన్నికల లో శ్రీ మోదీ భారతీయ జనతా పార్టీ కి రికార్డు స్థాయి లో విజయాల ను అందించారు. ఈ రెండు ఎన్నికల లో బిజెపి సంపూర్ణ మెజారిటీ ని సాధించింది.శ్రీ నరేంద్ర మోదీ 2019 మే 30వ తేదీ న భారతదేశ ప్రధానమంత్రి గా రెండోసారి ప్రమాణస్వీకారం చేశారు. దీంతో శ్రీ మోదీ రెండో పర్యాయం పదవీకాలం ప్రారంభం అయింది.భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడ రెండవసారి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం దేశ చరిత్రలో సంచలన నిర్ణయం తీసుకున్నారు నరేంద్ర మోడీ, కాశ్మీర్ లో ఆర్టికల్ 370, 35ఎ లను రద్దు చేస్తూ,లఢక్ ను విభజించి, అసెంబ్లీతో కూడిన కేంద్రపాలిత ప్రాంతంగా జమ్ముకాశ్మీర్ ను ప్రకటించింది మోది ప్రభుత్వం. జమ్మూకాశ్మీర్లో సైతం భారత రాజ్యాంగం అమలు చేశారు నరేంద్ర మోడీ. 2024 పార్లమెంటరీ ఎన్నికలలో మరో నిర్ణయాత్మక విజయం తర్వాత, శ్రీ నరేంద్ర మోదీ 9 జూన్ 2024న మూడవసారి భారతదేశ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.వరుసగా మూడవసారి ప్రధానిగా రికార్డు సృష్టించారు. యూపీఐ డిజిటల్ లావాదేవీలు, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన వంటి సంక్షేమ పథకాలు కోట్లాది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయి. విదేశాంగ రంగంలో జీ20 సదస్సును విజయవంతంగా నిర్వహించి భారతదేశ గ్లోబల్ నాయకత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. అంతేకాదు భారత దేశ ప్రధానమంత్రిగా రష్యా, అమెరికా, సౌదీ అరేబియా సహా దాదాపు 34 దేశాల అత్యున్నత పౌర పురస్కారాలు అందుకున్న వరల్డ్ లీడర్‌గా రికార్డు క్రియేట్ చేశారు.న్యూ దిల్లీలో ఇటీవల ముగిసిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ప్రపంచ వేదికపై భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యతను, దౌత్య సంబంధాలకు నిదర్శనంగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలోనూ, భారత్ బ్రిక్స్ వేదికగా అన్ని పక్షాలను ఏకతాటిపైకి తెచ్చింది. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ గ్లోబల్ సౌత్ కీలక కేంద్రంగా ఎదిగిన తీరు వర్ణించలేనిది.

# భక్తిశ్రద్ధలతో గణపతి హోమం

## -హోమాన్ని నిర్వహించిన మహావాది జలజ సత్యనారాయణ దంపతులు

## -అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

(ప్రజా సీమ )

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గణపతి హోమం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో బుధవారం నిర్వహించారు. మహావాది జలజ సత్యనారాయణ దంపతులు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చతుర్థి దీక్ష తీసుకున్న అనంతరం ఉద్యాపన కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంథనిలో అతి పురాతనంగా తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని ఆలయ కమిటీ నిర్వాహకులు మహావాది దయానంద్ పేర్కొన్నారు. దయానంద్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు విశేషంగా జరుగుతున్నాయి.



# సర్పంచులను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

(ప్రజా సీమ )

మంథని, మల్హార్‌రావు మండలాలకు చెందిన పలువురు నూతన సర్పంచులను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. మొట్టమొదటిసారిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) మంథనికి విచ్చేసిన సందర్భంగా పెద్దతుండ్ల సర్పంచ్ బండారి నర్సింగ రావు, పుట్టపాక సర్పంచ్ కన్నూరి రాజబాబు, మల్లారం సర్పంచ్ పొట్ల లక్ష్మి శ్రీకాంత్‌లను కొత్త శ్రీనివాస్ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులు తమ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ కిషన్ రెడ్డి, వార్డు మెంబర్ కన్నూరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# హత్య కేసును చాకచక్యంగా చేదించిన జమ్మికుంట పోలీసులు..

(ప్రజా సీమ )

హత్య కేసును 24 గంటల్లో ఛేదించిన జమ్మికుంట పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేదించిన పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్,మరియు పోలీసు సిబ్బంది..జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని తనుగుల గ్రామంలో భూ వివాదం నేపథ్యంలో బొజ్జపల్లి రాజబాబు,అనే వ్యక్తి హత్యకు గురైన సంఘటనకు సంబంధించి జమ్మికుంట పోలీసులు కేసును ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం:మృతుడు బొజ్జపల్లి రాజబాబు తన తల్లి A-3,.బొజ్జపల్లి లచ్చమ్మకు చెందిన భూమి విషయంలో కుటుంబ సభ్యులతో తరచూ వివాదాలకు దిగేవాడు. సదరు భూమిని విక్రయించాలని రాజబాబు కోరగా, కుటుంబ సభ్యులు అందుకు అంగీకరించకపోవడంతో వారితో తరచూ గొడవపడుతూ, దూషిస్తూ అసభ్యంగా ప్రవర్తించేఎంటలో అద్దెకు ఉంటోంది.గత పది రోజుల క్రితం తన బిడ్డ ఇంటికి A-3 కవిత, వద్ద, లచ్చమ్మ తనుగుల గ్రామానికి వెళ్లి నివసిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో రాజబాబు కుటుంబ సభ్యులపై కక్ష పెంచుకున్నాడు.తేదీ:10-09-26న మధ్యాహ్నం సుమారు 1.6.మారపెల్లి రాజయ్య,A-5 జూపాక సతీష్ తదితరులు కలిసి రాజబాబును పట్టుకుని చేతులతో కొట్టి మంచంపై పడవేసినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం అతని చేతులు, కాళ్లను మంచానికి కట్టి ఉంచినట్లు తెలిసింది. ఆ తర్వాత జూపాక శంకర్ చున్నీతో రాజబాబు మెడకు బిగించి పట్టుకోవడంతో అతడు మృతి చెందినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.రాజబాబు మృతి చెందినట్లు నిర్ధారించుకున్న అనంతరం, నిందితులు ఈ సంఘటనను దాచిపెట్టే ఉద్దేశంతో మృతదేహాన్ని దుప్పటిలో చుట్టారు. అదే రాత్రి A-1. జూపాక శంకర్, A-6 మారపెల్లి రాజయ్య మరియు A-7. జూపాక శంకర్ o/శీ లేట్ రామయ్య కలిసి మృతదేహాన్ని సైకిల్‌పై తరలించి, తనుగుల గ్రామ



శివారులోని శంకర్‌కు చెందిన పొలానికి తీసుకెళ్లారు. అక్కడ పార, గడ్డపారలతో గుంత తవ్వి మృతదేహాన్ని అందులో పూడ్చిపెట్టి, పైభాగంలో మట్టి మరియు తుమ్మ పొరకతో కప్పి, ఎవరూ గుర్తించకుండా చేసినట్లు విచారణలో వెల్లడైంది.పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు:మృతదేహాన్ని పూడ్చేందుకు ఉపయోగించిన పార, గడ్డపార, మృతదేహాన్ని తరలించేందుకు ఉపయోగించిన సైకిల్, రాజబాబు మెడ బిగించేందుకు ఉపయోగించిన చున్నీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.జమ్మికుంట పోలీసుల విజ్ఞప్తి:..భూ వివాదాలు, కుటుంబ సమస్యలు లేదా ఇతర వ్యక్తిగత వివాదాల విషయంలో ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా, సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా న్యాయస్థానాన్ని ఆశ్రయించి చట్టపరమైన మార్గంలో పరిష్కారం పొందాలని జమ్మికుంట పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

# పందులపల్లి గ్రామంలో భూ సమగ్ర రీ సర్వే ప్రారంభం

(ప్రజా సీమ ):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ సమగ్ర రీ సర్వే కార్యక్రమాన్ని మంథని మండలం పందులపల్లి గ్రామంలో బుధవారం ప్రారంభించారు. మంథని మండల సర్వేర్ రాజశేఖర్ చారి పందుల పల్లి, నాగారం గ్రామ శివారు హద్దులు చూపించారు. అనంతరం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని పందులపల్లి శివారు చివరి మొత్తానికి హద్దులు నిర్వహించడం జరిగింది. రైతులు భూ సమగ్ర సర్వేకు సహకరించాలని రైతులను అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, నాగారం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి, కన్నాల గ్రామ ఉప సర్పంచ్ దివ్య సంజీవరెడ్డి, కన్నాల గ్రామ జిపిఓ సతీష్ అధికారులు పాల్గొన్నారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma